జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం, 06 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 29 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , చైత్రమాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 06:15 AM , సూర్యాస్తమయం : 06:32 PM. దిన ఆనందాది యోగము : వర్ధమాన యోగము , ఫలితము: ఉద్యోగము దైవ దర్శనం తీర్థయాత్రలకు మంచిది

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

### మిత్ర విభూషణ్ ఇచ్చి సత్కరించిన అనురకుమార డిసనాయక

న్యూఢిల్లీ,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): శ్రీలంక అత్యున్నత పురస్కారం మిత్ర విభూషణ్‌ను ప్రధాని మోదీ అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు అనుర కుమార డిసనాయక.. ఆ అవార్డుతో శనివారం మోదీని

మిగతా1 2లో..

## ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ-2 బాంబర్‌ను మోహరించిన అమెరికా

న్యూఢిల్లీ,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): గుట్టుచప్పుడు కాకుండా అమెరికా మాత్రం తన సైనిక కదలికల్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. హిందూ మహాసముద్రం, ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో.. బీ2 బాంబర్‌ను మోహరించింది. అతిపెద్ద సంఖ్యలో బీ2 బాంబర్లను హిందూ మహాసముద్రంలో మోహరించేందుకు పెంటగాన్ ఆదేశాలు జారీ చేసింది.

మిగతా 2లో..

# సీతారాముల కళ్యాణం చూద్దాము రారండి

### నేడు అభిజిత్ లగ్నంలో సీతారాముల కళ్యాణం

## పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి

## 11 ఏళ్ల తర్వాత పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి



భద్రాచలం, ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి): విద్యుద్దీపాల వెలుగులో రామాలయం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. భక్తుల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఆర్టీసీ 800పైగా ప్రత్యేక బస్సులను నడుపుతోంది. నవమి కల్యాణం, మహాపట్టాభిషేకం మహోత్సవాలను దృష్టిలో ఉంచుకొని దేవస్థానం వారు ప్రసాదం కోసం 2 లక్షల లడ్డూలను, 200 క్వింటాళ్ల తలంబ్రాలు సిద్ధం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ నేతృత్వంలో బారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డాగ్ స్క్వాడ్ , బాంబు స్క్వాడ్ విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.

### 32 వేల మందికి తిలకించేందుకు అవకాశం

సీతారాముల కల్యాణ క్రతువుకు వేదికగా నిలిచే మిథిలా స్టేడియాన్ని ఆలయ ఇంజనీరింగ్ విభాగం అధికారులు సిద్ధం చేశారు. 32వేల మంది ప్రత్యక్షంగా

దక్షిణ ఆయోధ్యగా విరాజిల్లుతున్న భద్రాద్రి భక్తాద్రిగా మారింది. మిథిలా స్టేడియంలోని శిల్పకళా కోలితమైన వేదికపై చైత్రశుద్ధ నవమి అయిన నేడు శ్రీ సీతారామనంద్రస్వామి కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. ముందుగా ప్రధాన ఆలయంలో మూలవరులకు కల్యాణం నిర్వహిస్తారు. అనంతరం సీతారామచంద్రస్వామిని మేళతాళాలు, భక్తజన కోలాటాలు, వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ కళ్యాణ మండపానికి తీసుకొస్తారు. ఉదయం 10.30 మంచి మధ్యాహ్నం 12.30 వరకు శ్రీ పాంచరాత్ర ఆగమన శాస్త్ర అనుగుణంగా, అత్యంత శాస్త్రీయంగా స్వామివారి కళ్యాణం నిర్వహిస్తారు. ఈ వేడుకను వీక్షించేందుకు దేశం నలుమూలం నుంచి భక్తులు తరలిరావడంతో భద్రాద్రిక్షేత్రం శ్రీరామ నామస్మరణతో మారుమోగుతోంది.

## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

### నేడు బాలరాముడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు
### నాలుగు నిమిషాలపాటు బాల రాముడికి సూర్య తిలకం



న్యూఢిల్లీ,ఏప్రిల్5 : శ్రీరామ నవమి వేడుకలకు ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ముస్తాబవుతోంది. అక్కడ నూతనంగా నిర్మించిన రామ మందిరాన్ని ఆలయ అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. ఆదివారం నవమి సందర్భంగా ఆలయంలో బాల రాముడికి ప్రత్యేకంగా అభిషేకాలు, పూజలు నిర్వహించనున్నారు. అంతేకాదు మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో సూర్య తిలకం దిద్దనున్నారు. సూర్య కిరణాలు దాదాపు నాలుగు నిమిషాల పాటు బాల రామయ్య నుదుటిపై పడనున్నాయి. ప్రత్యక్ష దైవంగా భావించే సూర్యనారాయణుడు తన కిరణాలతో


మిగతా 12లో..

# గచ్చీబౌలి భూములపై దుష్ప్రచారం

### కావాలనే ఫేక్ వీడియోల సృష్టి
### అటవీ జంతువులకు ప్రాణహాని జరిగినట్లు చిత్రీకరణ
### ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి
### బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళి

హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): హైదరాబాద్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్ వర్క్ కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

మిగతా 2లో..



## హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

### సీఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ

హైదరాబాద్,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి): హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది.

మిగతా 12లో..

# చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

- బీఆర్‌ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కేసీఆర్



గజ్వెల్,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్‌ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్‌ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్‌ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్

మిగతా 12లో..

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

### 2026 మార్చినాటికి పూర్తి చేస్తాం: అమిత్ షా

రాయ్‌పూర్,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టుల నుంచి విడిపిస్తామని మరోసారి కేంద్ర హోం మంత్రి అమిత్ షా చెప్పారు. బస్తర్ పాండు కార్యక్రమంలో జరిగిన సభలో షా ప్రసంగిస్తూ.. బస్తర్‌లో మావోయిజం అంతమయ్యే దశలో ఉందని, వచ్చే ఏడాది నాటికి భారతదేశంలో

మిగతా 2లో..

## ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మిస్సింగ్

### బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఘటన

హైదరాబాద్, ఏప్రిల్5(ప్రజాజ్యోతి): సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. న్యూ బోయిన్‌పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉ ఒడే మహేశ్, ఉమా దంపతులుగా

మిగతా 2లో..

# ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం

### అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్‌ఎస్
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శలు
- కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లది ఫెవికాల్ బంధం
- అనేక సందర్భాల్లో బట్టబయలైన దోస్తీ
- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపణ



హైదరాబాద్, ఏప్రిల్5(ప్రజాజ్యోతి): తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు

మిగతా 2లో..

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- జపాన్‌లో వారం రోజుల పర్యటన
- 15నుంచి సీఎం రేవంత్ బృందం పర్యటన



హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరారయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో

మిగతా 2లో..

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం

- పారిశ్రామికవేత్తల చూపు తెలంగాణ వైపు
- పారిశ్రామికవేత్తల సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,ఏప్రిల్5(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు ఎన్నో అనుకూలతలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇండియా, లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రతినిధుల సదస్సులో పార్క్ హయత్ లో పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు. వీరితో పాటు శ్రీధర్ బాబు కూడా హాజరయ్యారు. ప్రభుత్వం తరపున పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. వివిధ దేశాల ఉత్పత్తులపై అమెరికా సుంకాలు విధిస్తోందని చెప్పారు. పలు దేశాల పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారని, పెట్టుబడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. తెలంగాణ ఎంఎస్‌ఎంఈలు ప్రపంచస్థాయిలో సత్తా చాటేలా ప్రత్యేక పాలసీ ఉందని

మిగతా 2లో..



# సంపాదకీయం

## రామో విగ్రహావాన్ ధర్మః

రామో విగ్రహావాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷–థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉ ంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకళ్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

## తుదిదశకు మావోయిస్టుల ఏరివేత

మొదటిపేజీ తరువాయి..

'లాల్ ఆతంక్' పట్టు– నుంచి విముక్తి చేయడానికి బీజేపీ ప్రభుత్వం కట్టు–బడి ఉ ందని ఆయన చెప్పారు.గత మూడు నెలల్లో 521 మంది నక్సల్స్ లొంగిపోయారని, 2024లో మొత్తం 881 మంది నక్సల్స్ లొంగిపోయానని చెప్పారు. లొంగిపోయే వారికి జనజీవన స్రవంతిలోకి తీసుకుంటామని అమిత్ షా హామీ ఇచ్చారు. అదే విధంగా ఆయుధాలు చేతపట్టిన వారు భద్రత దళాలను ఎదుర్కొంటారని హెచ్చరించారు. బస్తర్ ఇకపై భయానికి చిహ్నం కాదని, భవిష్యత్తుకు చిహ్నమని అన్నారు. గతంలో రాజకీయ నాయకులు ఈ ప్రాంతాన్ని సందర్శించకుండా, అభివృద్ధిని అడ్డుకున్నారని ఆయన విమర్శించారు. ఇక్కడ నాయకులు ప్రసంగాలు చేయకుండా ఆపేవారు, ముఖ్యమంత్రి వెళ్లవద్దని చెబుతారు, కానీ ఇప్పుడు మేము 50,000 మంది ఆదివాసీ సోదరులు, సోదరీమణులతో రామనవమి, అష్టమిని జరుపుకుంటు–న్నామని ఆయన చెప్పారు. అమిత్ షా పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉపముఖ్యమంత్రి విజయ్ వర్మ షా కూడా హాజరయ్యారు. క్యాబినెట్ మంత్రులు కేదార్ కశ్యప్, రాం విచార్ నేతమ్, బీజేపీ స్టేట్ ప్రెసిడెందట్ కిరణ్ సింగ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముందు అమిత్ షా దంతేవాడలోని మా దంతేశ్వరి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

# సీతారాముల కళ్యాణం చూద్దాము రారండి



మొదటిపేజీ తరువాయి..

స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు అణువుగా ఏర్పాట్లను పూర్తి చేయగా, ఇందుకు అవసరమైన ఏర్పాట్లును స్టేడియం ప్రాంగణంలో చేశారు. ఇందుకోసం సెక్టార్ స్పాన్ రూపొందించారు. స్వామి వారి కళ్యాణాన్ని తిలకించేందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు రానున్నాడు. అలాగే న్యాయమూర్తులు. ఐఎఎస్, ఐపీఎస్ అధికారులతో పాటు ఇతర ప్రముఖులు హాజరు కానుండడంతో అందుకు అనుగుణంగా వీరి కోసం ప్రత్యేక సెక్టార్ల రూప కల్పన చేశారు. దేవస్థానం అదికారులు విక్రయించిన కళ్యాణ టికెట్ల ఆధారంగా సెక్టార్లను సిద్ధం చేశారు. స్టేడియం ప్రాంగణాన్ని 24 సెక్టార్లుగా విభజించారు. అన్ని సెక్టార్ల నుంచి మొత్తం 34వేల మంది భక్తులు కల్యాణ ఉ త్సవాలను వీక్షించే అవకాశం ఉంది. భక్తుల కోసం 75 సీసీ టీవీలు, ఆరు ఎల్ ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా అధికార యంత్రాగం తరపున నాలుగు లక్షల తాగునీటి ప్యాకెట్లను సిద్ధం చేశారు. అలాగే కళ్యాణం అనంతరం స్వామి వారి తలంబ్రాలు, లడ్డూ ప్రసాదాల పంపిణీ కోసం 80 కౌంటర్లు ఏర్పాటు చేశారు. 2లక్షల లడ్డూలను, 200 క్వింటాళ్ల తలంబ్రాలను పంపిణీకి సిద్ధం చేశారు.

### పట్టు వస్త్రాలు సమర్పించనున్న ముఖ్యమంత్రి..

నేడు భద్రాద్రి లో జరిగే సీతారాముల కల్యాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరయ్యి రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టు వస్త్రాలను ముత్యాల తలంబ్రాలను సమర్పించనున్నారు. వాస్తవానికి భద్రాద్రి రామయ్య కళ్యాణంలో ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం తరపున సమర్పించడం సంప్రదాయంగా కొనసాగుతోంది. తొలుత ఈ సంప్రదాయానికి నైజాం నవాబు తానీషా శ్రీకారం చుట్టారు. అనంతరం భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం దేవాదాయ శాఖ పరిధిలోకి వెళ్లిన తరువాత తొలినాళ్లలో రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి లేదా దేవాదాయ శాఖ కమిషనర్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించేవారు. 1973లో అప్పటి ముఖ్యమంత్రి, జిల్లాకు చెందిన జలగం వెంగళరావు పట్టు వస్త్రాలు తెచ్చే సంప్రదాయానికి నాంది పలికారు. నాటి నుంచి నేటి వరకు ఎందరో ముఖ్యమంత్రులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అనంతరం డా. మర్రి చెన్నారెడ్డి, టంగుటూరి అంజయ్య, భవనం వెంకటరామిరెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి, నందమూరి తారక రామారావు, నారా చంద్రబాబునాయుడు, డా. వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి, కొణిజేటి రోశయ్య, నల్లారి



కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం తరపున పలుమార్లు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇందులో చంద్రబాబునాయుడు అందరి కంటే అత్యధికంగా రామయ్యకు సమర్పించడం విశేషం. కాగా 2009లో జరిగిన



ఎన్నికల సమయంలో నవమి రావడంతో ప్రోటోకాల్ సమస్య కారణంగా అప్పటి రెవెన్యూ దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి వీరభద్రయ్య రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015, 2016లో సీఎం కె.చంద్రశేఖర్‌రావు దంపతులు రామయ్యకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. 2017లో అప్పటి రాష్ట్ర గవర్నర్ నరసింహన్ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను స్వామి వారికి సమర్పించారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు సమర్పించిన గవర్నరుగా ఆయన రికార్డు సృష్టించారు. 2018 నుంచి 2022 వరకు దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పిస్తూ ఉ న్నారు. ముత్యాల తలంబ్రాలను 2015, 16లో తీసుకొచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్.. ఆ తర్వాత ఆ విధానానికి స్వస్తి పలికారు. ఆ తర్వాత ఒకసారి ఆయన మనవడు హిమాన్షుతో రామయ్యకు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అప్పట్లో ఆ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనాన్ని సైతం సృష్టించింది. ఇలా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భద్రాద్రి రామయ్యకు పట్టు వస్త్రాలను, ముత్యాల తలంబ్రాలను సమర్పించే విషయంలో గత ప్రభుత్వం అవలంబించిన తీరు రామ భక్తులను తీవ్రంగా కలిచి వేసింది. ఇదిలా ఉండగా ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత ఏడాది శ్రీరామనవమికి ఎంపీ ఎన్నికల కోడ్ ఉండటంతో సీఎం రాలేదు. ఈసారి నవమికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించేందుకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు అధికార వర్గాల ద్వారా సమాచారం. ఈ నేపథ్యంలో 11 ఏళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురైన ఈ తంతును తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ధరించనుండటంతో రామ భక్తులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

### భక్తులు ఆనందంగా వచ్చి సంతృప్తిగా వెళ్లాలి: భద్రాద్రి కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాద్రి రామయ్య కల్యాణాన్ని తిలకించడానికి వచ్చే భక్తులు ఎంత ఆనందంగా వస్తారో అంతే సంతృప్తితో తమ గమ్యస్థానాలకు చేరుకోవా అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ తెలిపారు. భద్రాచలంలో రామయ్య కళ్యాణ ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు. ఉష్ణోగ్రత అధికంగా ఉండటంతో 200 చోట్ల తాగునీరు అందుబాటులో ఉంచామని తెలిపారు. అలాగే మజ్జిగ ప్యాకెట్లు సైతం అన్ని సెక్టార్లతో పాటు ఇతర ప్రాంతాల్లో అందుబాటులో ఉంచుతామన్నారు. గోదావరి స్నానఘట్టాల వద్ద భక్తులు నిర్దేశంచిన ప్రాంతాలను దాటి వెళ్లి స్నానం చేయకుండా గజ ఈతగాళ్లు పర్యవేక్షించాలన్నారు.

# ఎంఐఎం కోటలు బద్దలు కోడతాం

మొదటిపేజీ తరువాయి..

ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉ ందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరిపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు. గ్రాడ్యుయేట్, టీ–చర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ– చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు– అందించారని మండిపడ్డారు. ఈ మూడు పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు.

# రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం


మొదటిపేజీ తరువాయి..

పేర్కొన్నారు. జహీరాబాద్ నిమ్జ్ లో పెట్టుబడులకు 6 అంతర్జాతీయ కంపెనీలు ముందుకొచ్చాయని, ఫుడ్ ప్రాసెసింగ్ ప్రోత్సహించి రైతులను వ్యాపారవేత్తలుగా మార్చుతామని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. పరిశ్రమల ఏర్పాటు–కు తెలంగాణలో ఉ న్న అనుకూలతలను వివరించి, ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాల అధికార ప్రతినిధులను ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు–కున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సాహకాలను వివరించారు. వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలే చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టు–బడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపే చూస్తున్నారన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకుని ఎక్కువ పెట్టు–బడులను ఆకర్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకొచ్చామన్నారు. తెలంగాణలో పెట్టు–బడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు 6 అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకొచ్చాయని, వీటిలో మూడు కొరియా కంపెనీలున్నాయని చెప్పారు. రాష్ట్రంలోని ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, పట్టణాల్లోనూ పరిశ్రమలు ఏర్పాటు– చేసేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తున్నట్లు– తెలిపారు. ఆగ్రో ప్రాసెసింగ్ రంగాన్ని ప్రోత్సహించి అన్నదాతలను వ్యాపారవేత్తలుగా తీర్చి దిద్దుతామని శ్రీధర్‌బాబు పేర్కొన్నారు.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌పో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళుతున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ– కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు.



దీంతోపాటు– జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు– సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు–బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు– దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో–2025'లో సిఎం రేవంత్ టీ–మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా –టైమ్ స్లాట్ కేటాయించనున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామికవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు– చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

# గచ్చీబౌలి భూమలుపై దుష్ప్రచారం


మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్, టీ–జీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. కంచె గచ్చిబౌలి లోని సర్వే నెంబర్ 25లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీ తో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ–, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు, హైదరాబాద్ యూనివర్సిటీ బిల్డింగ్ లను నిర్మించారు. వాటిని నిర్మించే టప్పుడు ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి దృష్టికి తీసుకు వచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని సమావేశంలో చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు–, లేనివి ఉన్నట్లు–గా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు వివరించారు. వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని అన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యుయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వాళ్లందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఈ భూములపై మొట్ట మొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ జా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని ఈ సమావేశంలో చర్చ జరిగింది. ఇదే తీరుగా ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని చర్చ జరిగింది. అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

## ఇండోపసిఫిక్ ప్రాంతాల్లో బీ-2 బాంబర్‌ను మోహరించిన అమెరికా

మొదటిపేజీ తరువాయి..

దీంతో డీగో గార్సియా దీవిలో ఉన్న మిలిటరీ బేస్‌కు ఆరు బీ2 బాంబర్ విమానాలను మోహరించారు. ప్లానెట్ ల్యాబ్స్ శాటిలైట్ చిత్రాల ఆధారంగా వాటిని కన్ఫర్మ్ చేశారు. ఇంకా అక్కడ ఉన్న షెల్టర్లు, హ్యాంగర్లలో ఏమైనా బాంబర్లు ఉండి ఉంటాయని అంచనా వేస్తున్నారు. అమెరికా వద్ద మొత్తం 20 బీ2 స్టీల్త్ బాంబర్ల ఉన్నాయి. అత్యంత అత్యాధునిక మిలిటరీ విమానాల్లో ఆరింటిని ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో మోహరించారు. అంటే తమ వద్ద ఉన్న ఫ్లీట్‌లో 30 శాతం అక్కడే ఉన్నట్లు స్పష్టం అవుతోంది. దీంట్లో చాలా వ్యూహాత్మక ఎత్తుగడలు ఉన్నట్లు భావిస్తున్నారు. బీ2 బాంబర్లతో పాటు యుద్ధ విమానాలను మోసుకెళ్లే నౌకలను ఇండోపసిఫిక్ ప్రాంతంలో మోహరిస్తున్నారు. రెండు యుద్ధ నౌకలను



హిందూ మహాసముద్రంలోకి, ఒకటి దక్షిణ చైనా సీ వద్దకు తీసుకెళ్తున్నారు. యూఎస్ఎస్ కార్ల్ విన్సన్.. మిడిల్ ఈస్ట్‌కు వెళ్తోంది, ఇక యూఎస్ఎస్ హ్యార్ ఎస్ ట్రూమన్.. ఆరేబియా సముద్రం నుంచి ఆపరేట్ చేస్తుంది. ఇక మూడవ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యూఎస్ఎస్ నిమిట్జ్..దక్షిణ చైనా సముద్రం దిశగా వెళ్లేందుకు పెంటగాన్ ప్లాన్ చేసింది. అకస్మాత్తుగా యుద్ధ నౌకలను ఎందుకు మోహరిస్తుందన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హిందూ మహాసముద్ర ప్రాంతంలో రక్షణ వ్యవస్థ బలోపేతం చేసే ఉద్దేశంతో ఈ చర్య చేపట్టినట్లు పెంటగాన్ తెలిపింది. యమెన్‌లోని హౌతీ మిలిటెంట్లను టార్గెట్ చేసే ఉద్దేశంతో బీ2 బాంబర్లను అమెరికా మోహరించినట్లు అనుమానిస్తున్నారు. అయితే ఒక్కొక్క బాంబర్ విమానం సుమారు 40 వేల పౌండ్ల సామర్థ్యం ఉండే పేలోడ్‌ను మోసుకెళ్లగలవు. అయితే యెమెన్ మిలిటెంట్లను తుది ముట్టించేందుకు ఆ బాంబర్లు చాలా ఎక్కువవుతాయని రక్షణ శాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## ప్రధాని మోదీకి శ్రీలంక అత్యున్నత పురస్కారం

మొదటిపేజీ తరువాయి..

సన్మానించారు. ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కీలక పాత్ర పోషించినట్లు శ్రీలంక అధ్యక్షుడు తెలిపారు. శ్రీలంకలో అత్యున్నత పౌర పురస్కారం అయిన మిత్ర విభూషణ్ అవార్డును 2008లో ప్రారంభించారు. ఆ నాటి అధ్యక్షుడు మహింద రాజపక్స ఈ అవార్డును నెలకొల్పారు. గతంలో మాల్దీవుల అధ్యక్షుడు మౌమూన్ అబ్దుల్ గయూమ్, పాలస్తీనా నేత యాసర్ అరాఫత్ అందుకున్నారు. లంక అధ్యక్షుడు దిసనాయకే తనకు మిత్ర విభూషణ్ అవార్డును



అందజేయడం గౌరవంగా భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. ఇది 140 కోట్ల మంది భారతీయులకు కూడా గర్వకారణమన్నారు. కొలంబోలోని ప్రెసిడెన్షియల్ సెక్రటేరియేట్‌లో జరిగిన కార్యక్రమంలో అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ప్రశంసా పత్రంతో పాటు రజత పతకాన్ని అందజేస్తారు. ఆ సిల్వర్ మెడల్‌లో 9 రకాల లంక ముత్యాలు ఉంటాయి. కమలం, విశ్వం, సూర్యుడు, చంద్రుడు, వరి కంకి గుర్తులు ఉన్నాయి. మెడల్‌పై ధర్మచక్రం.. బౌద్ధ సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.

## ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మిస్సింగ్

మొదటిపేజీ తరువాయి..

తెలుస్తోంది. వారి ముగ్గురు పిల్లలతోపాటు సంధ్యా అనే మరో కుటుంబ సభ్యురాలు కూడా కనిపించకుండా పోయారు. స్థానిక నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్‌గా మహేష్ పనిచేస్తున్నాడు. గురువారం మహేష్ ఇంటికి సంధ్యా వెళ్లింది. సంధ్యాతో పాటు అదే రోజు బయటకు వెళ్లి మహేష్, భార్య పిల్లలు తిరిగిరాలేదు. ఇంటి యజమాని సమాచారంతో పోలీసులకు మహేష్ బావ భిక్షపతి ఫిర్యాదు చేశాడు. భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆరుగురు ఆటో బుక్ చేసుకుని బోయిన్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ స్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆరుగురి ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పోలీసులు విచారణ చేస్తున్నారు. వీరి మిస్సింగ్ సికింద్రాబాద్‌లో మిస్టరీగా మారింది.

# రాధా కృష్ణ భవన్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

– నివాళులు అర్పించిన విశ్రాంత ఉద్యోగులు



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజాజ్యోతి స్వాతంత్ర సమరయోధుడు,సామాజిక విప్లవ యోధుడు,భారత మొదటి ఉప ప్రధాని ప్రముఖ నేత కీర్తిశేషులు బాబు జగ్జీవన్ రావు జయంతిని శనివారం ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యలయం రాధా కృష్ణ భావాన్ లో బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు ప్రసంగిస్తూ బాబు జగజీవన్ రామ్ గారు బీహార్ లోని అతి వెనుకబడిన ప్రాంతమైన షాబాద్ జిల్లా చాంద్వ గ్రామం లో శోబీ రామ్, బసంతి దేవి దంపతులకు 1908లో జన్మించి స్వతంత్ర సంగ్రామంలో తన వంతు పాత్ర నిర్వహించి ఆ కాలంలోనే గొప్ప పేరు సాధించారని,భారత దేశ చరిత్రలో 57 సంవత్సరాల అతి సుదీర్ఘ కాలం పార్లమెంటును ఏలి,అందులో 30 సంవత్సరాలు వ్యవసాయ,రక్షణ,ఆరోగ్య రైల్వే మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా వివిధ హోదాలలో పనిచేసిన ఏకైక వ్యక్తి అన్నారు.విద్యార్థి దశలో అహింస మార్గానికి ఆకర్షితుడై,1930లో సత్యాగ్రహ ఉద్యమం లో పాల్గొని,1971 లో భారత యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా గా ఉండి దేశానికి అనన్యమైన సేవలందించారని,భారతదేశ గ్రీన్ రెవల్యూషన్ సమయంలో రెండు సార్లు వ్యవసాయ మంత్రిగా వ్యవహరించారని,దళితుల హక్కులను అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిస్తే వాటిని చట్ట రూపంలో అమలు చేయడానికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి మరువలేనిది,అటువంటి మహోన్నత వ్యక్తి జన్మదినాన్ని ప్రభుత్వం సమతా దినోత్సవంగా జరుపుకోవడం అదృష్టమన్నారు.కార్యక్రమంలో అధ్యక్షుడు రాంచంద్రారెడ్డి,ప్రధాన కార్యదర్శి సోమిసెట్టి శ్రీధర్,మండల అధ్యక్షుల బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి,వెంకటశెట్టి,యుగంధర్ రెడ్డి, కృష్ణయ్య,శ్రీనివాసులు,వెంకట్ రెడ్డి,ప్రభాకర్, సాయిరెడ్డి,కృష్ణ రెడ్డి,రాములు,సంజీవగౌడ్ లు పాల్గొన్నారు.

## ఘనంగా పూడూరు గ్రామంలో
# బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి





గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 05 :జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం పూడూరు గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రావు విగ్రహమునకు పూలమాలవేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. భారతదేశ మాజీ ఉప ప్రధానిగా దళిత బాంధవుడుగా స్వతంత్ర సమరయోధుడిగా భారతదేశ జాతీయ కాంగ్రెస్ సభ్యుడుగా ఉండి బాబు జగ్జీవన్ రావు ఈ దేశానికి చేసినటువంటి సేవలు ఎనలేనివి మరియు ఆయన జయంతిని మనం ఈ విధంగా చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఏఆర్ సేవా సమితి కమిటీ మెంబర్,గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు, అంబేద్కర్ యువజన సంఘం వారు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మాచర్ల గ్రామామంలో
# ఘనంగా బాబు జగ్జీవన్ రావు 118 వ జయంతి



గద్వాల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 05: జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం మాచర్ల గ్రామంలో,బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి సందర్భంగా జగ్జీవన్ రావు చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా జరపడం జరిగింది. తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ గద్వాల జిల్లా ప్రధాన కార్యదర్శి జి, నర్సింలు మాట్లాడుతూ.. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ బీహార్ రాష్ట్రంలోని చాంద్వా అనే గ్రామంలో 05/04/1908 సంవత్సరములో జన్మించారు,తండ్రి శోభిరామ్ తల్లి వాసంతి దేవి లకు ఎనిమిదవ సంతానం జగ్జీవన్ రామ్జగజీవన్ రామ్ 5/4/1908 నుండి 6/7/1986 వరకు బాపూజీ గా ప్రసిద్ధి చెందారు.ఒక భారతదేశ ఉప ప్రధానిగా స్వాతంత్ర్య భారత దేశ జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రాజకీయలలో అతను 30 సంవత్సరాలకు పైగా వివిధ శాఖలతో మంత్రిగా పనిచేశారు భారత చరిత్రలో ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా దళిత బాంధవుడు పనిచేశాడు జనవరి 1979 నుండి జూలై 1979 వరకు ఆయన భారత దేశ ఉప ప్రధానిగా కూడా పని చేశారు 1971 ఇండో-పాక్ యుద్ధం లో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారు ఇది బంగ్లాదేశ్ ఏర్పడుటకు దారితీసింది రెండు వేరువేరు పదవీ కాలాలలో కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఆయన హరిత విప్లవం మరియు భారత వ్యవసాయం యొక్క ఆధునీకరణకు గణనీయంగా దోహదపడింది. ముఖ్యంగా 1974 కరువు సమయంలో తీవ్రమైన ఆహార సంక్షోభాన్ని పరిష్కరించే బాధ్యతను ఆయనకు అప్పగించారు. అని తెలపడం జరిగింది.ప్రాథమిక విద్య గ్రామ బ్రాహ్మణ వీధిలోనే పాఠశాలలో హైస్కూల్ విద్య అర్రా మునిసిపాల్ పట్టణంలో అభ్యసించారు. హరిజనులకు కొచ్చే స్కాలర్షిప్లు 3 లేదా4రూపాయలు,అది నిరాకరించి మెరిట్ స్కాలర్షిప్ లకు మాత్రమే దరఖాస్తు చేసుకోనేవాడు. అందుకు తగ్గట్టు ప్రతిభావంతముగా చదివేవాడు 1926 జులై లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరి విద్యార్థి నాయకుడిగా ఎదిగాడు 1981లో కలకత్తా విశ్వవిద్యాలయం నుండి యస్ సి డిగ్రీ పాసయ్యాడు8 సంవత్సరాల వయసులోనే మొదటి భార్య మృతి చెందింది 1935 జూన్ లో ఇంద్రాణి దేవితో ద్వితీయ పెళ్లి జరిగింది,1935 లోనే కలకత్తాలో రవిదాస్ మహాసభ దళితుల మహాసభ జరిగింది 1935 లోనే జరిగిన అఖిలభారత దళితి వర్గ సంఘటన ఆవిర్భావించింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మహిళా కూలీలు, పారిశుద్ధ్య కార్మికులు, ఎం,రంగనాథు రామన్ గౌడు, చెన్నయ్య, భాస్కర్, ముక్కరయ్య, రాజు,మారెప్ప, నరసింహులు,బుడ్డన్న, నాగేషు, పంపాన్న, తదితరులు పాల్గొనడం జరిగింది.

# మహనీయుల జీవితం ఆదర్శప్రాయం

– ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి









నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05ప్రజా జ్యోతి మహనీయుల జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శప్రాయమని ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి గారు అన్నారు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ ఆవరణలో బాబు బాబు జగ్ జీవన్ రామ్ 118 వ ఘనంగా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ గారు జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ గారు కలిసి ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే %ణతీ%. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ భరత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్పూర్తిదాయకమని ఆయన ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సంఘ సంస్కర్తగా,రాజకీయవేత్తగా,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహావ్యక్తి అని వివిధ శాఖలకు కేంద్ర మంత్రిగా విశిష్ట సేవలు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# వెంటిలేషన్ పనులు కొనసాగింపు

– మట్టి తవ్వకాలు వేగవంతం – డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగింపు
– ఎస్ఎల్‌బీసీ ప్రత్యేక అధికారి శివశంకర్





నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి ఎస్ ఎల్ బి సి,టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను శనివారం ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి పర్యవేక్షించారు.నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల %వాదీజ% సొరంగ%శీ% లో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ,నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు.టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు,మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియను కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ,సమాంతరంగా జరుగుతున్నట్లు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు.%+వా×% అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు,సలహాలు ఇస్తు శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను కొనసాగిస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్,సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య,ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి,హైడ్రా అధికారి,దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్లు పాల్గొన్నారు.

## మూసాపేట రెవెన్యూ ఉద్యోగులను బెదిరించిన
## కాంగ్రెస్ పార్టీ మూసాపేట మండల అధ్యక్షుడు పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



అడ్డాకుల. ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) ఇసుక తరలింపు విషయంలో మూసాపేట తహసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రికార్డ్ అసిస్టెంట్, ఆర్. ఐ. తాసిల్దారులను, లంజా కొడకా..బట్టలూడదీసి ఉరికిచ్చి తంతా..నని బెదిరించిన కాంగ్రెస్ పార్టీ మూసాపేట మండల అధ్యక్షుడు శెట్టి శేఖర్ పై చర్యలు తీసుకోవాలని శనివారం మూసాపేట పోలీస్ స్టేషన్ లో రెవెన్యూ ఉద్యోగులు ఫిర్యాదు చేశారు. తమ విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా నానా బూతులు తిట్టి రూమ్ లో వేసి తంతానని, బట్టలూడదీసి ఉరికించి కొడతానని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈ జేఏసీ చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, టి.జి.ఓ.ఎస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విజయకుమార్, టీఎస్జీవోఎస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రనాయక్ , టీ.జి.ఓ.ఎస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్, టీ.జీ.ఎస్.ఏ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, టీఎస్జీవోస్ యూనియన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా కార్యాలయ కార్యదర్శి దేవేందర్, భూత్పూర్ యూనిట్ అధ్యక్షులు రవికుమార్, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.


# రాజీవ్ యువ వికాసం పథకకానికి దరఖాస్తుల ఆహ్వానం

– జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఖాజా నాజిమ్ అలీ అన్సారీ



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని బీసీ అత్యంత వెనుకబడిన తరగతుల ఈ-బీసీ నిరుద్యోగ యువతీ, యువకులు వివిధ రకాల వ్యాపారాలను నిర్వహించేందుకు దరఖాస్తు చేసుకోవాలని నాగర్కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారి నాజీమ్ అలీ అన్సారి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాజీవ్ యువ వికాసం పేరుతో బీసీ అత్యంత వెనుకబడిన తరగతుల ఈ-బిసి కులాల యువతి,యువకుల వారికి బిసి సంక్షేమ కార్పొరేషన్ ద్వారా చేయడం జరుగుతుందని ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన జిల్లా మున్సిపాలిటీలు మండలాలకు యూనిట్లు కేటాయిస్తారని రూపాయలు 50 వేల వరకు ఖర్చయ్యే యూనిట్లకు ప్రభుత్వం 100% సబ్సిడీ ఇస్తుందని,రూపాయలు 50,000 నుంచి రూ.లక్ష వ్యయంతో కూడిన ప్రాజెక్టులకు 90% సబ్సిడీ 10% బ్యాంకు రుణం ఉంటుందని,రూ. 2 లక్షల వరకు 80%,4 లక్షల వరకు ఉన్న యూనిట్లకు 70% సబ్సిడీ ఇచ్చి మిగిలిన 30% బ్యాంకు రుణాల ద్వారా గ్రౌండింగ్ జరుగుతుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే వారు ఈ నెల 14 వరకు దరఖాస్తులను ఆన్లైన్లో అందజేయాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తులకు ఆధార్, రేషన్ కార్డు, తాజా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ తరువాత జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫొటో జత చేసి అందజేయాలని కోరారు.రవాణా వాహనాల యూనిట్లకు దరఖాస్తు చేసుకునేవారు శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ యూనిట్లకు దరఖాస్తు చేసుకునే వారు పట్టా పాసు పుస్తకం, వికలాంగులైతే సదరన్ ధృవీకరణ పత్రాలు అదనంగా జత చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న వారు అర్హులు కాగా వ్యవసాయ యూనిట్లు స్థాపించుకునే వారికి 60 ఏళ్ల వరకు అవకాశం ఉందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లోని వారికి 1,50,000 ల రూపాయల లోపు మున్సిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేసుకునేవారి కుటుంబ వార్షికాదాయం రూ.రెండు లక్షలలోపు ఉండాలని తెలిపారు.రూ.50 వేలలోపు యూనిట్లకు వంద శాతం,లక్ష లోపు యూనిట్లకు 90 శాతం, రెండు లక్షల లోపు యూనిట్లకు ఎనబై శాతం, నాలుగు లక్షల లోపు యూనిట్లకు 70 శాతం సబ్సిడీ అందజేస్తారని పేర్కొన్నారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు 10,000 మంది ఆన్లైన్ దరఖాస్తు చేసుకోగా, కేవలం 2000 మంది మాత్రమే తమ దరఖాస్తుల ప్రింటెడ్ హార్డ్ కాపీలను అందజేశారని,మిగిలిన వారందరూ కూడా ఆన్లైన్ అప్లికేషన్ ప్రింటెడ్ కాపీలను తప్పనిసరిగా ఆయా కార్యాలయాల్లో అందజేయాలని ఆయన కోరారు.

# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి): ఊట్కూర్ మండల శివారులో పేకాట స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి ఆరుగురు పై కేసు నమోదు చేశారు. శనివారం నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని ఊట్కూరు మండల శివారులో కొంతమంది డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట ఆడుతున్నట్లు నమ్మదగిన సమాచారం రావడంతో టాస్క్ ఫోర్స్,ఊట్కూరు పోలీసులు సంయుక్తంగా పేకాట స్థావరంపై దాడులు నిర్వహించి ఆరుగురు వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 7700 రూపాయల నగదు 6 సెల్ ఫోన్లు, 3 బైక్ లు, పేకముక్కలు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి గేమింగ్ ఆక్ట్ ప్రకారం ఆరుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉట్కూర్ ఎస్సై కృష్ణంరాజు తెలిపారు.

## షాట్ సర్క్యూట్‌తో
# విద్యుత్ స్థంబానికి మంటలు

– అప్రమత్తమైన అధికారులు



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్ ద్వారం వద్ద గల విద్యుత్ స్తంభానికి అమర్చిన ఇంటర్నెట్ తీగలకు మంటలు రావడం తో విద్యుత్ కు అంతరాయం కలిగింది. వెంటనే హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది,పోలీసు సిబ్బంది,విద్యుత్ శాఖ అధికారులు అక్కడ చేరుకొని ప్రమాదం జరగకుండా మరమ్మతులు చేపట్టారు.విద్యుత్ శాఖ సిబ్బంది చాకచక్యంగా రాత్రివేళ కాలిపోయిన తీగలను తీసివేసి వెంటనే విద్యుత్ స్పాట్ బిల్లర్ ఎండి.ఆజం ఫైర్ స్టేషన్ వాహనమెక్కి దాని పైనుంచి స్తంభాన్ని ఎక్కి చాకచక్యంగా విద్యుత్ని పునరుద్ధరింపజేశాడు. కార్యక్రమంలో ఏఈ మన్యా నాయక్,లైన్ మెన్ ఎమ్. డి.ఆజం,ఫైర్ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.

## అమాజిక సేవకు గుర్తింపే నిజమైన గౌరవం

– ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) సమాజ సేవకు గుర్తింపే నిజమైన గౌరవమని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన చింతలపల్లి నిర్మలాదేవి నారాయణరావు జీవిత సాఫల్య పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవకు గుర్తింపే నిజమైన గౌరవమని,సామాజిక రంగంలో విశేష సేవలు అందించిన ప్రముఖులకు అంచనాలకు మించి గౌరవం ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పురస్కారాన్ని స్వీకరించారు.

## ఘనంగా 118వ బాబు జగ్జీవన్ రావు జయంతి



అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఎప్రిల్ 05: అల్లంపూర్ నియోజకవర్గం వడ్డేపల్లి మండలం శాంతినగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా చేయడం జరిగింది.అలంపూర్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ మాట్లాడుతూ.. ఈ భారత దేశంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అనేక సేవల కోసం కృషిచేసిన భారతదేశ స్వాతంత్ర సమరయోధుడు దళిత నాయకుడు,భారతదేశంలో అనేక మైనటువంటి సేవలను చేసినటువంటి వ్యక్తి జయంతి మనం జరపడం చాలా సంతోషంగా ఉందని మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకుడు వై.రామ్మోహన్,ఐకెపి ఉద్యోగులు ఎల్లప్ప, కాంట్రాక్టర్ ప్రేమ్ రాజు, పైపాడు ఓబులేసు, సులేమాన్,యోహాన్, రాజారావు,ఆశీర్వాదం విజయ్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యువత సామాజిక అభివృద్ధికి కృషిచేయాలి

– జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి యువత సామాజిక అభివృద్ధికి కృషిచేయాలనీ జిల్లా కలెక్టర్ బాధవత్ సంతోష్ అన్నారు. కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ కు భారత ప్రభుత్వం,కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ అందించిన నేషనల్ యూత్ అవార్డు సందర్భంగా శనివారం శివకుమార్ ను జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శివ కుమార్ కు ఈ అవార్డు రావడం చాలా గొప్ప విషయమని రెండు తెలుగు రాష్ట్రాల్లో నుంచి మన నాగర్ కర్నూల్ జిల్లా కు ఈ అవార్డు రావడంతో నాగర్ కర్నూల్ జిల్లాకు మంచి పేరు సాధించడం జిల్లా కే గర్వకారణమని,రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమలతో యువతకు,సామజిక అభివృద్ధికి ముందడుగు వేయాలని సూచించారు.

## సామాజిక ఉద్యమాలను బలోపేతం చేయాలి

• జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య
• ఘనంగా 117వ డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి



**మరిపెడ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర్య సమరయోధుడు, దళిత జన బాంధవుడు,సమతావాది, సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని,డా: బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతిని కెవిపిఎస్ ఆధ్వర్యంలో మరిపెడ పట్టణ కేంద్రం, అబ్బాయి పాలెం,గుండెపూడి తాళ్ళ ఉకాల్, ఎడ్జెర్ల, తదితర గ్రామాలలో శని వారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య మాట్లాడుతూ మహనీయుల త్యాగాల స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాలఆర్థిక, రాజకీయ, సామాజికంగా అభివృద్ధి చేయడానికి కృషిఉద్యమించా లన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను పారదోలాలని పిలుపు నిచ్చారు. ఈ నెల 11న,మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి,14న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల కన్వీనర్ బాణాల ఎల్లయ్య,కెవిపి ఎస్ మండల నాయకులు వద్లకొండ గంగరాజు, సిఐటియు మండల నాయకులు నందిపాటి వెంకన్న,ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ గోపి,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నాగరాజ్, మున్సిపాలిటీ ఉద్యోగుల సంఘం నాయకులు కేలోథ్ శ్రీనివాస్ నాయక్, కారు డ్రైవర్ల అసోసియేషన్ నాయకులు రవి, వివిధ గ్రామాలకు చెందిన కెవిపిఎస్ నాయకులు మల్లెపంగు విజయ్, మధుసూదన్, నరేష్, వద్లకొండ మాల్సూర్, వద్లకొండ రాములు, మామిడాల శ్రీకాంత్, గంట ఎల్లయ్య, జినక వెంకన్న గంగుల వెంకటేష్, చింత వెంకటేష్, దాసరి వెంకన్న, గోపి రమేష్, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన దళిత ప్రజా సంఘాల జేఏసీ

• అణగారిన ప్రజల హక్కుల కోసం పోరాడిన యోధుడు డాక్టర్ జగజీవన్ రామ్



**నర్సంపేట/ ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి :** నర్సంపేట పట్టణంలో దళిత ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక పాత ఎమ్మార్వో ఆఫీస్ కార్యాలయం ముందు భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి, సమతవాద, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా దళిత రత్న కళ్ళే పెల్లి ప్రణయ్ దీప్ దళిత ప్రజా సంఘాల కో కన్వీనర్ వహించగా ముఖ్య అతిథులుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ గద్ద వెంకటేశ్వర్లు దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ జనగాం కుమార్ ప్రజాసంఘాల నాయకులు అందె రవి, దళిత ప్రజా సంఘాల జేఏసీ కో కన్వీనర్ దళిత రత్న గుంటి వీర ప్రకాష్,దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ తడుగుల విజయ్,జయంతి ఉత్సవాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.భారత మాజీ ఉప ప్రధాని. దళిత వర్గాల ఆశాజ్యోతి. సమతా వాది. డాక్టర్ బాబు జగజీవన్ రామ్ అంటరాని వారి శ్రేయస్ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత నేత బీహార్ లో ఒక సామాన్య రైతు కుటుంబంలో 1908 ఏప్రిల్ 5న జగ్జీవన్ రామ్ జన్మించారు. ఆయన జన్మదినాన్ని భారతదేశమంతటా –సమత దివాస్‌గా జరుపుకుంటారు–ఒక వర్గంపై జరుగుతున్న సామాజిక బహిష్కరణకు వ్యతిరేకంగా నిరసన తెలుపడానికి ఆయన ప్రేరణ వచ్చింది అప్పుడు ఆయన అనగారిన ప్రజల హక్కుల కోసం పోరాటాన్ని కొనసాగించారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో జగ్జీవన్ రావు ఉత్సాహంగా పాల్గొన్నారు. దేశానికి తొలి కార్మిక శాఖ మంత్రిగా మరియు రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ వంటి కీలక శాఖలో కేంద్ర మంత్రిగా కొనసాగారు.జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు భారతదేశ ఉప ప్రధానిగా పనిచేశారు. సత్యాగ్రహం. ఇండియా వంటి ఉద్యమాలలో. గాంధీజీ వెంట నడిచారు తన 78 వేట కన్నుమూశారు. అనుసరించిన ఆదర్శాలు ఆయన జీవితం నేటి యువతకు ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది. నేటి తరానికి జగ్జీవన్ రామ్ జీవితమే ఆదర్శం ఆయన బాటలో యువత ప్రయాణించాలి.జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు బోయిని నారాయణ ఉపాధ్యాయ సంఘ నాయకులు సాంబయ్య ప్రభుత్వ ఉపాధ్యాయులు గిరిగాని శ్రీనివాస్ కుల పెద్దలు మాదాసి సదానంద కరుణాకర్ నవీన్ రాజు మాల మహానాడు నాయకులు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

◆ రైతాంగ ఉద్యమాల బలోపేతంకై 7,8తేదీలలో జాతీయ సమావేశాలు
◆ ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్



**నర్సంపేట, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి :** అకాల వర్షాలతో పంటలు కోల్పోయిన రైతులకు ఎకరానికి 50వేల రూపాయల పరిహారం అందించి ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రభుత్వాలు తక్షణమే స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఈరోజు స్థానిక నర్సంపేట ఓంకార్ భవన్ లో జరిగిన అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతాంగం అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే తీరా చేతికి పంటలు వచ్చే దశలో అకాల వర్షాలు తీరని నష్టాన్ని చేకూర్చాయని రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న వరి మిర్చి మామిడి అరటి తదితర పంటలు నేలమట్టమై 10 లక్షల ఎకరాలలో తీవ్రమైన నష్టం వాటిల్లిందని దాంతో రైతాంగం తీరని ఆవేదనతో ఆందోళనలో ఉన్నారని ఇలాంటి పరిస్థితులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంట చేనులను పరిశీలించి బాధిత రైతాంగానికి భరోసా కల్పించి ఎకరాకు కనీసం 50వేల రూపాయల పరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. అలాగే మొక్కజొన్నలను వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ఏర్పాటు చేసి కుంటి సాకులు లేకుండా భేషరత్తుగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ క్రమంలో రైతు సంఘం కార్యకర్తలు ఎక్కడికి అక్కడ రైతులకు అండగా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 7,8 తేదీల్లో జలంధర్‌లో ఏఐకేఎఫ్ జాతీయ సమావేశాలు జాతీయస్థాయిలో రైతాంగ ఉద్యమాలను మరింత బలోపేతం చేయడానికి అఖిలభారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ సమావేశాలు ఈనెల 7 8 తేదీలలో పంజాబ్ రాష్ట్రంలోని జలంధర్ లో జరగనున్నాయని ఈ సమావేశాలకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పెద్దారపు రమేష్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వరికుప్పల వెంకన్న గిరిజన రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ వి తుకారాం నాయక్ హాజరవుతారని తెలిపారు.

## గ్రామ శాఖలే భారత కమ్యూనిస్టు పార్టీకి పట్టుకొమ్మలు

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి



**హసన్ పర్తి, ఏప్రిల్–05(ప్రజాజ్యోతి) :** వర్గ పోరాటాలను తీవ్రతరం చేసి దోపిడీ పాలకవర్గాలను రాజ్యాధికారం నుండి తరిమి కొట్టడానికి గ్రామ శాఖలే పునాదిగా పనిచేస్తాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి పేర్కొన్నారు. శనివారం రోజున హసన్ పర్తి మండలం అనంతసాగర్ గ్రామ శాఖ మహాసభ గిన్నారపు రాజు అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన నేదునూరి జ్యోతి మాట్లాడుతూ దేశంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. మార్క్సిస్టు సిద్ధాంతమే ఆయుధంగా శ్రామిక వర్గ పార్టీగా దోపిడి పీడన వివక్షత, అసమానతలు లేని సమ సమాజం నిర్మాణం కోసం ఎన్నో వీరోచిత పోరాటాలు నిర్వహించిందన్నారు. నిజాలను నిగ్గు తేలి స్వేచ్ఛ స్వాతంత్రాల కోసం శ్రామిక ప్రజల హక్కుల కోసం దేశ పురోగతి కోసం అనన్యమైన త్యాగాలు చేసిన పార్టీ సిపిఐ అని అన్నారు. నిర్బంధాలను ఎదుర్కొని, నిషేధాలకు గురై లాఠీచార్జులు ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపి ఉజ్వల పోరాటాలను నిర్మించి శ్రామిక వర్గ ప్రజల్ని విప్లవోద్యమం వైపు నడిపించిన పార్టీ అన్నారు. ఈ నేపథ్యంలో 2025 మే 26, 27 తేదీలలో హనుమకొండ జిల్లా సిపిఐ మహాసభలు హసన్ పర్తి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని, సభల విజయవంతానికి విరివిగా విరాళాలు అందించి సహకరించాలని పిలుపునిచ్చారు అనంతరం బికేఎంయు జాతీయ నాయకులు మోతే లింగారెడ్డి సిపిఐ జెండా ఎగురవేసి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల నాయకత్వాన దేశమంతా భూ పోరాటాలు నిర్వహించి దున్నేవానికే భూమి కావాలని ఉద్యమాలను నిర్మించి లక్షలాది ఎకరాల భూములను భూమిలేని పేదలకు పంచిన చరిత్ర సిపిఐ పార్టీది అన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం తీసుకురావడంలో సిపిఐ పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. రైతు వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేసి రైతాంగానికి మద్దతు ధర ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి నేదునూరి రాజమౌళి మాట్లాడుతూ దళిత బహుజనులకి రాజ్యాంగం అందించిన హక్కులను కాపాడుకొనుటకు శ్రామిక వర్గ పోరాటాలతో సామాజిక న్యాయ పోరాట శక్తులు ఐక్య పోరాటాలు నిర్వహించాలని తెలిపారు. హసన్ పర్తి మండలం సిపిఐ కార్యదర్శి మెట్టు శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలలో పార్టీ శాఖలు ఏర్పాటు చేసి 100 సంవత్సరాల ఉత్సాహాలను ఘనంగా నిర్వహించి జిల్లా మహాసభలకు సన్నద్ధం అవుదామని తెలిపారు. అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. అనంతసాగర్ గ్రామ శాఖ కార్యదర్శిగా గిన్నారపు రాజు, సహాయ కార్యదర్శులుగా మంద రమేష్, రేణిగుంట్ల రమేష్, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ గణేష్, ఓ సురేష్, ఎన్. శ్రీనాథ్, ఏ. కొమురెల్లి, ఏ. నరేష్, జి. రాజు, సిహెచ్ సమ్మయ్య, సిహెచ్ ఆరోగ్యంను ఎన్నుకొనడం జరిగినది. కమిటీ సభ్యులుగా సురేష్, చిన్ని, శ్రావణ్, రాజయ్య, రవి, కవిత, శాంతాలను ఏకగ్రీవంగా ఎన్నుకొనడం జరిగినది.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ కృషి

• షెడ్యూల్ కులాల ఉన్నతికి ఎనలేని పోరాటం
• 50 ఏళ్ల పాటు సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా కొనసాగిన నేత
• మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మహమ్మద్ రియాజ్ పాషా





**మరిపెడ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** అణగారిన వర్గాల అభివృద్ధి కోసం, వెనుకబడిన షెడ్యూల్ కులాల ఉన్నతికి పోరాటాలు చేసిన మహానేత బాబు జగజీవన్ రామ్ అని మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రియాజ్ పాషా అన్నారు. శనివారం బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని మరిపెడ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రియాజ్ పాషా మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త బాబు జగజీవన్ రామ్ అని కొనియాడారు. కులరహిత సమాజం కోసం, సమ సమాజ స్థాపన కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు.అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన జగజీవన్ రాములు స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు.1936లో తొలిసారిగా పార్లమెంటేరియన్ గా ఎన్నికైన ఆయన 1986 వరకు 50 ఏళ్ల పాటు సుదీర్ఘ పార్లమెంటేరియన్‌గా కొనసాగిన ఏకైక నేత అన్నారు.భారత క్యాబినెట్లో రక్షణ మంత్రిగా, ఉప ప్రధానిగా ప్రజాస్వామ్యంలో ఆయన కీలకపాత్ర పోషించారన్నారు.అదే సమయంలో షెడ్యూల్ కులాలు సమాజంలో ఎదుర్కొన్న సమస్యలను రూపుమాపేందుకు ఆయన చేసిన సంస్కరణలు పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ ప్రెస్ క్లబ్ కోశాధికారి మచ్చ రాజేష్,ఆర్గనైజింగ్ సెక్రటరీ జిల్లా,సహాయ కార్యదర్శి పోతుల గోవర్ధన్,గౌరవ సలహాదారు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 15న, కొత్తపేటలో ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్థూపా ఆవిష్కరణ



**బయ్యారం ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఐఎఫ్‌టియు జాతీయ ప్రధానకార్యదర్శి,టైల్స్ వర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అమరుడు కామ్రేడ్ ఎస్కే ముక్తార్ పాషన్న స్మారక స్తూపావిష్కరణ సభను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం బయ్యారం మండల పరిధిలోని సాంబశివ, మాధురి టైల్స్ ఫ్యాక్టరీలలో కరపత్రాలు ఆవిష్కరించారు. తెలంగాణ టైల్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏపూరి వీరభద్రం మాట్లాడుతూ కామ్రేడ్ పాషన్న జీవితాంతం కార్మికుల హక్కుల సాధనకు,సమస్యల పరిష్కారం కోసం పోరాడారని అన్నారు. ముఖ్యంగా పెంకు పరిశ్రమల కార్మికులకు చట్టబద్ధ వేతనాలు,పిఎఫ్, పండుగ సెలవులు, గ్రాడ్యుటీ,బోనస్ తదితర సౌకర్యాల కొరకు నాలుగుదశాబ్దాల క్రితం యూనియన్ ను స్థాపించి అనేక పోరాటాలు నిర్వహించి హక్కులు సాధించారని అన్నారు.కార్మిక పక్షపాతిక నిజాయితీగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని అన్నారు.కామ్రేడ్ పాషన్న ది24.9.2020న అమరత్వం పొందారని అన్నారు.కామ్రేడ్ ఎస్.కె ముక్తార్ పాషన్న స్మారకార్థం బయ్యారం మండలం కొత్తపేటలో నిర్మాణం చేసిన స్మారక స్థూపాన్ని ఏప్రిల్ 15న ఆవిష్కరించడం జరుగుతున్నందున టైల్స్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కే సారంగపాణి జిల్లా ప్రధానకార్యదర్శి ఎండి రాసోద్దీన్,ఐఎఫ్టియు ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి శివారపు శ్రీధర్,సహాయ కార్యదర్శి మాందంశెట్టి నాగేశ్వరరావు,నాయకులు భూక్యా రాము,టైల్స్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**భూపాలపల్లి బ్యూరో ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని మహాదేవపూర్ మండల కేంద్రములో సామాజిక ఆసుపత్రి ఆవరణ లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించరు.ఈ కార్యక్రమంలో వివిధ కుల సంఘాల,వివిధ పార్టీల నాయకులు హజరై మహనీయునికి పూల మాలలు వేసి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ గంట చంద్రశేఖర్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి నివాళు లు అర్పించారు.ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దళితుల పక్షాన పార్లమెంట్ వేదికగా చట్టసభలో మన హక్కుల కోసం తను ఎంతో కృషి చేసి ప్రజలకు హక్కులు కల్పించిన మహనీయుడని తెలిపారు. 27 సంవత్సరాల వయస్సులోనే తాను పార్లమెంటు సభ్యుడుగా కావడం ఆనాటి కాలంలో అదొక రికార్డుగా ఉందని అంతేకాకుండా తమ జాతి కోసం నిరంతరం శ్రమించేవాడనీ జాతీయస్థాయిలో రక్షణ, రైల్వే, కార్మిక, ఆహార, వ్యవసాయ, ఆరోగ్య వివిధ రకాల శాఖలను చేపట్టిన ఆయన బ్రిటిష్ కాలం నాటి రైల్వే వ్యవస్థను పునర్వ్యవస్థీకరించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్‌కు దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు, సింగిల్ విండో చైర్మన్ తిరుపతి రెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయి, మరియు నల్లభూగ ధర్మయ్య, వేమునూరి జక్కయ్య, లింగాల సమ్మయ్య, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు సాగర్ల రాజు, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు అమీన్, మాదిగ మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, మహదేవ్పూర్ టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం మరియు తదితరులు పాల్గొన్నారు.

## హేమాచల క్షేత్రంలో భక్తుల రద్దీ



**మంగపేట, ఏప్రెల్ 05(ప్రజాజ్యోతి) :** రెండవ యాదగిరి గుట్టగా ప్రసిద్ధి గాంచిన మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి శనివారం భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం స్వామి వారి ఆలయ సమీపంలోని చింతా మణి జలధార, ఎద్దుముక్కు ప్రాంతాలను సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన భక్తుల గోత్ర నామాలతో ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి, ఆలయ చరిత్రను, శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారి మహిమలను భక్తులకు వివరించారు. ఆలయ అర్చకులు, భక్తులు, అలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రావుకు ఘన నివాళి



**హసన్ పర్తి, ఏప్రిల్–05 (ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆదేశానుసారం హసన్ పర్తి మండలం సుబ్బయ్య పల్లి గ్రామంలో బాబు జగ్జీవన్ రావు 118వ జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పుట్ట సురేందర్, జిల్లా కాంగ్రెస్ జాయింట్ సెక్రెటరీ వస్కుల చిరంజీవి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్‌ఉపాధ్యక్షులు పుట్ట కృష్ణస్వామి,65వ డివిజన్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మరియు కార్యకర్తలు పుట్ట. సంజీవయ్య,పుట్ట విల్సెంట్, పుట్ట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## బాధిత కటుంబానికి అండగా ఉంటాం..

• గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి



**దామెర, ఏప్రిల్ 5(ప్రజా జ్యోతి):** బాధిత కటుంబానికి అండగా ఉంటామని గ్రామాభివృద్ధి చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు. దామెర మండలం ఒగ్లాపూర్ లో మాజీ సర్పంచ్ రాసమల్ల జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందారు. ఈ సందర్భంగా శనివారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమానికి గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.5 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. తమ ప్రగాఢ, సానుభూతి తెలిపి, భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మన్నెం ప్రకాశ్ రెడ్డి, కేతిపెల్లి రాజిరెడ్డి, దామెర శంకర్, కిన్నెర రమేష్(కిన్నెర ఆర్ట్స్), రాసమల్ల కిరణ్, నల్ల దయాకర్, నల్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దేవరుప్పుల ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**దేవరుప్పుల ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి) :** దేవరుప్పుల మండల కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ.. 1935లో అఖిలభారత దళిత తరగతుల లీగ్ ను ప్రారంభించి, దళితుల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. బోనగిరి యాకస్వామి, ఎండీ జాకీర్, దౌపతి రవి, ఉప్పలయ్య, కాడబోయిన వెంకన్న, కొంగరి ఉమేష్, నడిదే చల్మారెడ్డి, గోలి కృష్ణ రెడ్డి, భూక్య మల్లేష్, పసునూరి సుధాకర్, జక్కుల గంగరాజు, బబ్బురి బాలరాజ్, నాతి పూర్ణచందర్, ఆకుల సంతోష్, కారుపోతుల విజయ్ తదితరులున్నారు.

## ధ్వంసమైన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

◆ అబ్బాయిపాలెంలో పిఆర్ రోడ్లను పరిశీలిస్తున్న
◆ సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య



**మరిపెడ, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** గత సంవత్సరం జూలై ఆగస్టు నెలలో వరద తాకిడికి ధ్వంసమైన రహదారి వ్యవస్థను వెంటనే మెరుగుపరచాలని సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో శనివారం ఆయన దెబ్బతిన్న రోడ్లను పరిశీలించారు.ఈ సందర్భంగా వీరయ్య మాట్లాడుతూ అతివృష్టి తో దెబ్బతిన్న వ్యవసాయ పొలాలు చెలకలను, ఇండ్లను అట్లాగే రోడ్లను ఆర్భాటంగా కేంద్ర,రాష్ట్ర పరిశీలన బృందాలు ఆనాడే అంచనాలు వేసిన నేటికీ పనులు మొదలు పెట్టకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.సంవత్సరం కాలం ముగించుకొని మరో రెండు నెలలలో వర్షాకాలం ప్రారంభం కానున్న సందర్భంగాపనులనుప్రారంభించకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వాలు మొద్దునిద్రవీడిపనులనుప్రారంభించాలన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి వెంటనే పనులు కొనసాగే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.లేనియెడల ఆయా గ్రామాల ప్రజలతో ప్రభుత్వ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వీరయ్య హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్,మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న,కొండ ఉప్పలయ్య,నాయకులు నందిపాటి వెంకన్న,ఎర్ర వెంకన్న,స్థానికులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**టేకుమట్ల ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర బహుజన రథసారథి మంద ప్రభాకర్ జన్మదిన వేడుకలు టేకుమట్ల బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సంగీ రవివర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చెయగా ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ బహుజన సిద్ధాంతాన్ని సామాన్య ప్రజల్లోకి తీసుకెళ్లి ఎంతోమంది మేధావులను తయారు చేసిన ఘనత ప్రభాకర్ అని అన్నారు. మాన్యశ్రీ కాన్సిరాం ఆలోచన విధానాన్ని బెహన్ జి కుమారి మాయావతి అడుగుజాడల్లో బహుజన ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్న ఘనత మంద ప్రభాకర్ కు దక్కుతుందన్నారు.. వారు మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి, జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, భూపాలపల్లి మండల అధ్యక్షులు బుర్రి కుమారస్వామి, సీనియర్ నాయకులు మురారి,సదానందం తదితరులుపాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందచేత

గరిడేపల్లి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి): ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురైన ఇద్దరు మహిళలకు సీఎం రిలీఫ్ ఫండ్



చెక్కు అందచేసినట్లు కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె చాంద్ మియా తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామానికి చెందిన కీత మల్లీశ్వరి కి 65000 రూ., పిడమర్తి సత్యవతి కి 15500 రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి ఆ సమస్యను తీర్చే నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కీత సోమయ్య,పాలెల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గ్రంథాలయ కార్యదర్శిగా ఎన్నికైన సామ రాజేందర్ రెడ్డి



భువనగిరి, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. బార్ అసోసియేషన్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు,గ్రంథాలయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా,ఎన్నికైన ప్రముఖ అడ్వకేట్ సామ రాజేందర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన కక్షిదారులకు తన వంతు న్యాయం చేస్తానని అన్నారు అలాగే న్యాయ వాదులకు పూర్తి సహకారం అందిస్తూవారికి అండగా నిలబడ తానని,హామీ ఇచ్చారు. అదేవిధంగా లాయర్లపై జరిగే దాడులను తీవ్రంగా ఖండిస్తూ లార్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

గరిడేపల్లి,ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి) : అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త బాబు జగ్జీవన్‌రామ్ అని మాజీ డీసీసీబీ డైరెక్టర్,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండ నర్సిరెడ్డి కొనియాడారు. శని వారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ కుల రహిత సమాజం కోసం కృషిచేసిన మహనీయుడు జగ్జీవన్‌రామ్ అన్నారు. అన్ని వర్గాల సమానత్వాన్ని చాటి చెప్పిన ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. భారత ప్రభుత్వం కేబినేట్‌లో సుదీర్ఘకాలంగా మంత్రిగా,ఉప ప్రధానిగా సేవలు అందించార న్నారు. ఆయన కృషి వల్లే ఈనాడు భారతదేశం ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృదిని సాధించి ఇతర దేశాలకు ఎగుమతి చేస్తుందన్నారు. 1971 భారత్ - పాకిస్థాన్ యుద్ధంలో భారత్ గెలుపుకు రక్షణశాఖమంత్రి గా బాబూ జగ్జీవన్‌రామ్ కృషి ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ త్రిపురం సీతారాంరెడ్డి రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ,ఎస్సీ వెల్ఫేర్ మండల అధ్యక్షులు పిట్టా బాబు,బీసీ గురుకుల (అవంతిపురం) ప్రిన్సిపాల్ నవీన్ కుమార్,జై భీమ్ షెడ్యూల్డ్ కులాల డెవలప్మెంట్ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు కొత్తపల్లి రవి,నకెరకంటి రవి, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కానుగు హుస్సేన్,సీనియర్ జర్నలిస్ట్ బరిగెల విజయ్ కుమార్,ప్రైవేట్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ మెగాజాబ్ మేళాకు భారీ గా తరలిన యువత

దామరచర్ల, ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ): నల్లగొండ జిల్లా పోలీసుల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి శనివారం దామరచర్ల మండలం నుండి పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతీ యువకులు తరలి వెళ్లారు. మిషన్ పరివర్తన్ యువతేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిరుద్యోగులైన యువతీ యువకుల కోసం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో ఉద్యోగాల కల్పన ధ్యేయంగా మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వారి యొక్క విద్యార్హతలు నైపుణ్యం మేరకు పేరు మోసిన కంపెనీల ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిపి ఉద్యోగాలు అందించనున్నారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి 300కు పైగా నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు వెళ్లేందుకు సిద్ధం కాగా వాడపల్లి ఎస్సై ఏమి రెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను సైతం ఏర్పాటు చేశారు. పోలీసుల పనితీరు పట్ల నిరుద్యోగ యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ ఐ ఉట్కూరు నాగిరెడ్డి, సిబ్బంది నరేందర్, భాస్కర్, ఖయ్యూం, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

హాలియా,ఏప్రిల్5(ప్రజా జ్యోతి): భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్118 జయంతి వేడుకలు హాలియా పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గడుసు సైదిష్ మాదిగ,మండల అధ్యక్షుడు గార్లపాటి ప్రసాద్ మాదిగ,మంద గౌతమ్,మేడేపల్లి మోహన్ రావు, బూడిద విజయ్,నకిరేకంటి సైదులు మాదిగ,కూర వెంకటయ్య, రావులపాటి రవిశంకర్,ఎడవల్లి రంజిత్,యేసు రాజు,సేలం రాజు, గోవర్ధన్,రావులపాటి ఎల్లయ్య, బరపాటి సైదులు,శేఖర్,సైదులు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలులో రైతులను ఇబ్బంది పెట్టొద్దు

### మద్దతు ధర రూ.2300 తక్కువ కాకుండా చెల్లించాలి
### హెచ్ఎంటి ధాన్యం కూడా కొనుగోలు చేయాలి
### మిల్లర్స్ తో సమావేశంలో సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్

మిర్యాలగూడ, ఏప్రిల్ 05,( ప్రజాజ్యోతి ): ధాన్యం కొనుగోలు రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టొద్దని మిల్లర్స్ ను కోరారు సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ శనివారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో రైస్ మిల్లర్స్ తో అత్యవసర సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధర రూ.2300 తగ్గకుండా చెల్లించాలని, తేమ శాతం పేరుతో ఎలాంటి కొర్రీలు పెట్టొద్దని అన్నారు. అన్ని రకాల ధాన్యంతో పాటు హెచ్ఎంటి రకాలను కూడా కొనుగోలు చేయాలని ఆదేశించారు. ధాన్యం తూకాలలో ఎలాంటి హెచ్చుతగ్గులు లేకుండా చూడాలని అన్నారు. ప్రతి రైస్ మిల్లులో రైతులకు తాగునీరు వంటి కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. మిల్లు ఎదుట ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ధాన్యం దిగుమతి చేసుకొని ట్రాఫిక్ ఇక్కట్లు తొలగించే బాధ్యతను మిల్లు యాజమాన్యం చేపట్టాలన్నారు. మిల్లు కెపాసిటీ మించిపోతే ధాన్యాన్ని మరో మిల్లుకు తరలించాలన్నారు. సీఎంఆర్ నిబంధన మేరకు ప్రతి మిల్లు సామర్థ్యంలో 50 శాతం ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. రైతులను ఇబ్బంది పెట్టకుండా మర్యాదగా ప్రవర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో



తహసిల్దార్లు హరిబాబు, సురేష్ కుమార్, డి ఏ ఓ శ్రీనివాస్ శర్మ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకటరమణ చౌదరి, ఉపాధ్యక్షుడు గంటా సంతోష్ రెడ్డి, బండారు కుశలయ్య, గుడిపాటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు

# అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర

### విక్రమార్కునికి కన్నీటి వీడ్కోలు
### ఎమ్మెల్యే లు మందుల సామెల్, జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు,మాజీ ప్రజాప్రతినిధులు పరామర్శ
### శోకసంద్రంలో వెంపటి

తుంగతుర్తి, ఏప్రిల్ 5,(ప్రజా జ్యోతి): అనారోగ్యంతో మృతి చెందిన తిరుమలగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,



వెంపటి గ్రామం మాజీ సర్పంచ్ దాయం విక్రం రెడ్డి అంత్యక్రియలు శనివారం మండల పరిధిలోని వెంపటి లో నిర్వహించారు. విక్రమ్ రెడ్డి సతీమణి, కుమార్తె ఝాన్సీ రెడ్డి, కుమారుడు పృథ్వీరాజ్ స్థానికులను చూసి బోరున విలపించారు. వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన వందలాది మంది అభిమానులు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన మృతదేహాన్ని చూసి కన్నీటి పర్యంతమయ్యారు. భౌతికకాయాన్ని వైకుంఠ రథంలో గ్రామంలో ఊరేగించారు. అనంతరం పాడెలో ఆయన భౌతికకాయాన్ని తరలించగా కుమారుడు పృథ్వీరాజ్ చితికి నిప్పుపెట్టారు. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్,సూర్యాపేట శాసనసభ్యులు ,



మాజీ మంత్రి గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు, పారిశ్రామికవేత్త సంకినేని కృష్ణారావు విక్రమ్ రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానికుల తోపాటు వందలాది మంది అభిమానులు, పార్టీల నాయకులు, కార్యకర్తలు, డప్పు కళాకారులు, కోలాట కళాకారులు తరలివచ్చి అశ్రు నయనాల మధ్య జై విక్రమ.. జై..జై విక్రమా.. అంటూ విక్రమ్ రెడ్డికి వీడ్కోలు పలికారు.

# విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించాలి

### చదువుతోపాటు క్రీడలలో విద్యార్థులు రాణించాలి
### క్రీడలు మానసిక ఉల్లాసానికి శరీర ధృఢత్వానికి ద్రోధ పడతాయి
### ఎంఈఓ సలీం షరీఫ్,ఏజీఎం మురళీకృష్ణ

కోదాడ టౌన్, ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి): కోదాడవిద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపినప్పుడే వారికి మానసిక ఉల్లాసంతో పాటు శరీర దృఢత్వం ఏర్పడుతుందని ఎంఈఓ సలీం షరీఫ్



అన్నారు. శనివారం పట్టణంలోని శ్రీ చైతన్య రెసిడెన్షియల్ పాఠశాలలో డాక్టర్ బి ఎస్ రావు మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ సలీం షరీఫ్,శ్రీ చైతన్య ఏజీఎం మురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో పాల్గొనడం వలన మానసిక ప్రశాంతత చేకూరుతుందని ఒత్తిడిని అధిగమించగలరని ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. అనంతరం విజయవాడ జోన్ ఏజీఎం మురళీకృష్ణ మాట్లాడుతూ శ్రీ చైతన్య అంటే చదువు,ర్యాంకులు ఒకటే కాదని తమ విద్యార్థులు క్రీడా పోటీలలో రాణించగలరని తెలిపారు. ఈ





కార్యక్రమంలో ఆర్ఐ వినోద్,దండా వెంకటేశ్వర్లు,ప్రిన్సిపాల్ గోపాలస్వామి,పూర్ణ, వీరారెడ్డి,ప్రశాంతి,టీచర్స్, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతన్న విలవిల

### -మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి
### -మాజీ సర్పంచ్ శిరీషకొండారెడ్డి

హుజూర్ నగర్ ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రాక రైతన్నలు విలవిల ఆడుతున్నారని మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి సింగారం మాజీ సర్పంచ్ శిరీష కొండారెడ్డి వాపోయారు. మండల పరిధిలోని వేపల సింగారం గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హుజూర్నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా పంట కోతలు మొదలై సగానికి పైగా అయిపోతున్నప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ%శీ% ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం వ్యవహరిస్తున్న నాన్చుడి ధోరణి వల్ల రైతన్నలు దళారులు మిల్లర్స్ చేతిలో మోసపోయి గోసబడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఎన్నికలసందర్భంగా కౌలు రైతులకు రైతాంగానికి ఇచ్చిన హామీలో భాగంగా రుణమాఫీ రైతు భరోసా పండించిన ధాన్యానికి బోనస్ వంటి



హామీలను అమలు చేయకపోవడం వలన రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతిలో రైతులు మోసపోయారని గుర్తు చేశారు. పౌరసరఫరాల శాఖ మంత్రిగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి మిల్లర్స్ తో మాట్లాడి ధరల స్థిరీకరణ చేయాలని వారం 10 రోజుల క్రితం క్వింటాలకు 2400 నుండి 2500 పలికిన వరి ధాన్యం నేడు 2100 నుండి 2200 మాత్రమే కొనుగోలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వలన రైతంగం పూర్తిగా నష్టపోతున్నారని పేర్కొన్నారు గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 3000 నుంచి 3200 పలికిన వరి ధాన్యంను నేడు రైతన్నలు అడ్డికి పావు చేరుకు అమ్ముకోవాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు కెసిఆర్ ప్రభుత్వం గతంలో కేంద్ర ప్రభుత్వం సహకరించకపోయినప్పటికీ కరోనా కష్టకాలంలో కూడా రైతన్నలు పండించిన చివరి కేజీ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేసింది అన్నారు కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు మాటలు అసత్య ప్రచారంతో కాలం వెల్లదిస్తుందన్నారు ఇప్పటికైనా ప్రభుత్వ%శీ% రైస్ మిల్లర్స్ తో మాట్లాడి రైతులు పండించిన పంటలకు ధరల స్థిరీకరణకు ప్రయత్నం చేయలన్నారు సమావేశంలో మాజీ సర్పంచ్ అన్నెం శిరీష కొండారెడ్డి బిఆర్ఎస్ మండల నాయకులు సారెడ్డి భాస్కర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి సామల హరి లీల బ్రహ్మారెడ్డి చడపంగు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ,సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు ప్రారంభం

### మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే అభివృద్ధి
### చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్,లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్డ్ ప్రెసిడెంట్ ఇరిగి కోటేశ్వరి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి): మహిళలు ఆర్థిక ప్రగతి సాధించినప్పుడే అభివృద్ధి సాధ్యమని చెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గండూరి కృపాకర్,లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి చార్టర్ ప్రెసిడెంట్




ఇరిగి కోటేశ్వరి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో మణి డెంటల్ హాస్పిటల్ పక్కన గల శ్రీ భగవాన్ ఆయుర్వేదిక్ బిల్డింగ్ నందు స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ,సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన టైలరింగ్,ఎంబ్రాయిడరీ,జర్దోసి,మగ్గం వర్క్స్ ఉచిత శిక్షణ తరగతులను వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదిగేందుకు ఈ ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మహిళలు స్వయం ఉపాధి పొందేలా మూడు నెలల పాటు శిక్షణ తరగతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో రాణించేలా ముందుండాలని అన్నారు. అనంతరం టైలరింగ్ లో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్ఫూర్తి సూర్యాపేట ఆధ్వర్యంలో సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆప్ స్ఫూర్తి అధ్యక్షురాలు బి.శ్రీదేవి, మాజీ అధ్యక్షురాలు తన్నీరు ప్రమీల,మాజీ జడ్పీ కేతిరెడ్డి పద్మ, లయన్స్ మెంబర్ పగిళ్ల రేణుక,ట్రైనర్స్ గుండపునేని లక్ష్మి, శ్రీరామదాసు రేణుక,కుక్కడపు భిక్షం,కొప్పుసందీప్, కళ్యాణ్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# శాంతి భద్రతల తో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం

### పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషకరం
### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): శాంతి భద్రతల తో పాటు, సామాజిక కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు,



సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పోలీస్ శాఖను అభినందించారు. జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో శనివారం నల్గొండ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాబ్ మేళాలో కనీసం 30 వేల బేసిక్ పే నుండి ఉద్యోగాలు ఇవ్వడం సంతోషమని అన్నారు. పోలీసులు 24 గంటలు పని చేసే ఉద్యోగులుగా ప్రజల భద్రతతో పాటు, సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ముఖ్యంగా నల్గొండ జిల్లాలో పోలీస్ తరపున ఇంత పెద్ద జాబ్ మేళా నిర్వహించడం జిల్లాలో మొదటిదని అన్నారు. ఈ జాబ్ మేళాలో ఉన్నత చదువులు చదివిన వారు కూడా ఉద్యోగాల కోసం వచ్చారని అన్నారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో మరో జాబ్ మేళాను త్వరలోనే నల్గొండ లో ఏర్పాటు చేస్తామన్నారు. మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా నల్గొండ జిల్లాను తీర్చిదిద్దడంలో మిషన్ పరివర్తనను అమలు చేయడం, అలాగే ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను చేయడం అభినందనీయమన్నారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారికి నియామక పత్రాలను అందజేశారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన వారు మొదటిసారి వేతనం తక్కువగా ఉన్నప్పటికీ నిరాశపడవద్దని, అనుభవం కోసం కృషి చేయాలని, తాను కూడా మొదటి సారి 18000 /-రూపాయల ఇంటర్న్‌షిప్ తో బొంబాయి లో పని చేశానని తెలిపారు. ఎంత దూరంలో ఉద్యోగం వచ్చినా పనిచేయాలని, భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందేందుకు ఇది ఉపయోగపడుతుందని అన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ పోలీస్ ఆధ్వర్యంలో పరేడ్ మైదానంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు 112 కంపెనీలు వచ్చాయని, సుమారు 2500 ఖాళీలు ఈ జాబ్ మేళాలో భర్తీ చేయనున్నామని, 4,000 మంది అభ్యర్థులు ఇప్పటివరకే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. ఇప్పటివరకు ఎక్కువగా 45 వేల జీతానికి ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందని అన్నారు. యువత సంఘవిద్రోహ శక్తులుగా తయారు కాకుండా ఇలాంటి జాబ్ మేళాలు నిర్వహించడం ద్వారా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో ఈ జాబ్ మేళా ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు మొదటి ఉద్యోగం అని తేలికగా తీసుకోకుండా, కష్టపడి పని చేయాలని, రానివారు నిరాశ పడవద్దు అని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రెండు నెలల క్రితం యువతేజం అనే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ ను ఏర్పాటు చేశామని చెప్పారు. జాబ్ మేళాలో హాజరైన వారందరికీ ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక వందన సమర్పణ చేయగా, డీఎస్పీ శివరాంరెడ్డి, జాబ్ కో-ఆర్డినేటర్ రవి తదితరులు పాల్గొన్నారు.



# కంప్యూటర్ సైన్సులో బాన్సువాడ వాసి సౌమ్యకు డాక్టరేట్



**ప్రజా జ్యోతి ఆర్ సి బాన్సువాడ, ఏప్రిల్ 5,** కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో బాన్సువాడ వాసి సౌమ్య డాక్టరేట్ సాధించారు. బాన్సువాడ నియోజకవర్గ%శీ% నర్సుల్లాబాద్ మండలపరిధిలోని బొమ్మన్ దేవుపల్లి గ్రామానికి చెందిన అధ్యాపకులు జంబిగ శంకర్ సతీమణి సౌమ్య అన్నామలై యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. "బిహేవియర్ అనాలసిస్ ఆఫ్ హ్యూమన్ అండ్ అనిమల్స్ యూజింగ్ డీప్ లర్నిండ్" పై పరిశోధన గ్రంథం అందించగా, ఈమేరకు యూనివర్సిటీ డైరెక్టరెట్ ఆఫ్ అకడమిక్ నుండి అవార్డుజారీ చేశారు. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. బాలసుబ్రమన్యన్, డాక్టర్ వైదేహి పర్యవేక్షణలో గ్రంథం సమర్పించారు. డాక్టరేట్ గ్రహీత సౌమ్య ప్రస్తుతం స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. కళాశాల యాజమాన్యం, సహచర సిబ్బంది, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ ప్రాంత మహిళకు డాక్టరేట్ రావడం పట్ల ఈ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సహాయం



**బాన్సువాడ ప్రజా జ్యోతి ఆర్ సి ఎప్రిల్ 05** బాన్సువాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ దండు విజయ్ కుమార్ మూడు రోజుల క్రితం గుండెపోటుకు గురయ్యారు. నిజామాబాద్ లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు వాల్స్ బ్లాక్ కావడంతో వైద్యులు స్టెంట్స్ వేశారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో జర్నలిస్టు లు శుక్రవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చారు. బాన్సువాడ జర్నలిస్ట్ లు 30,500 ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు జర్నలిస్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బైరి సుధాకర్ గౌడ్, కార్యదర్శి గంట చంద్రశేఖర్, సీనియర్ జర్నలిస్ట్ లు మల్లికార్జున్, వైవి ప్రసాద్, సతీష్ గౌడ్, డాంగే గంగాధర్, ప్రచేతన్ కుమార్, ఎర్రవటీ పోశిరాం తదితర జర్నలిసులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి 05.** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళు లర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ముందుగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఉన్న ఆ మహనీయుడి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాన్సువాడ నియోజకవర్గం చందూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నూతనంగా ఏర్పాటు చేసిన ఆ మహనీయుడి విగ్రహాన్ని ఆవిష్కరించిన పోచారం ఈ కార్యక్రమంలో వర్ని మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా మరియు బాన్సువాడ నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులు వాహనాలు తనిఖీ

– ప్రయాణికులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి: ఎస్సై గంగాసాగర్



**సదాశివ నగర్.ఏప్రిల్ 5 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలో స్ప్రింగ్ ఫీల్డ్ హై స్కూల్ వద్ద ఏఎస్ఐ గంగాసాగర్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేశారు వాన దారులకు పలు సూచనలు చేసినారు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇస్తే తల్లిదండ్రులపై కేసు నమోదు చేస్తామని వారు అన్నారు వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ లైసెన్స్ ఆర్ సి దగ్గర ఉంచుకోవాలని వారు అన్నారు ప్రతి ఒక్క వాహనదారుడు సీట్ బెల్ట్ ధరించాలని వాన దారులకు పోలీసులు సూచించారు హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాల నివారణ అరికట్టవచ్చని ఏఎస్ఐ గంగాసాగర్ అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ గంగాసాగర్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 6 న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరించాలి

– రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త పోటీ చేయాలి
– ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలి
– ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారు
– స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుంది
– కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి




**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 5.** కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణంలోని రాజారెడ్డి గార్డెన్స్ లో అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో పార్టీ జండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. అంతే కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పక పోటీ చేయాలనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలనీ సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారనీ, స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుందనీ అందుకే ప్రతి ఒక్కరూ పోటీ చేసి గెలిచి ప్రజలకు మరింత పారదర్శకమైన పాలన అందించాలని అన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, పీపుల్ ,బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్







**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 5.** బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఏప్రిల్ 5, 1908 లో బీహార్ రాష్ట్రం లోని భోకపూర్ జిల్లా చంద్వా గ్రామంలో శోభి రామ్ వాసంతి పుణ్య దంపతులకు జన్మించారని తెలిపారు. ఆయన జీవితం రాజకీయంగా వృద్ధి చెందిందని, క్విట్ ఇండియా పోరాటం, గ్రీన్ రెవల్యూషన్ వంటి పోరాటాల్లో పాల్గొన్నారు తెలిపారు. 1952 .56 సమాచార మంత్రిత్వ శాఖ, 1956.62 లో రైల్వే మంత్రిత్వ శాఖ, 1962.63 లో రవాణా, కమ్యూనికేషన్ శాఖలు నిర్వహించారని తెలిపారు. 1967.70 కాలంలో గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా హరిత విప్లవానికి నాంది పలికారని తెలిపారు. 40 సంవత్సరాలు పార్లమెంట్రియన్ గా, 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీ లకు రాజీవ్ యువ వికాసం క్రింద యువత, అర్హులైన వారు యూనిట్ల స్థాపనకు ఈ నెల 14 లోగా ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత నాలుగు నెలల క్రితం ప్రభుత్వం వసతి గృహాల మేనూ 40 శాతం. పెంచిందని, తద్వారా మంచి భోజనం విద్యార్థులకు అందజేయడం జరుగుతున్నద్ తెలిపారు. ప్రతి ఇన్స్టిట్యూట్ కు ఒక అధికారిని నియమించడం జరిగిందని, విద్యార్థులకు అందుతున్న భోజనం, వసతి సౌకర్యాలను పరిశీలించి నివేదికలు సమర్పించడం జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుచున్నదని, జిల్లాలో 60 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్ర కాంత్ రెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఎంపీ గా, ఉప ప్రధానిగా పనిచేశారని, రాజకీయంగా ఉన్నతిదయ్యాడని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో శాఖ గ్రంథాలయాలు పనిచేస్తున్నాయని, యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు పలువురు పలు సంఘాల ప్రతినిధులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చందర్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత, ఆర్డీఓ వీణ, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దయానంద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్05(ప్రజాజ్యోతి):** బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నాగిరెడ్డిపేట్ ఎమ్మార్పియస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పియస్ మండల అధ్యక్షుడు తొంట సాయిలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు బాబు జగ్జీవన్ రావ్ అని జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారన్నారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసిన ఘనత జగ్జీవన్ రావ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ మండల ఉపాధ్యక్షుడు కర్రె బాగాని దావీద్,ప్రధాన కార్యదర్శి కొంటోళ్ల రాజు, సహాయ కార్యదర్శి రవి,సభ్యులు రంగేరి సాయిలు, దేవసాయం, నీలం రవి, బండెల్ల అశోక్, బిక్షపతి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# సీతారాముల కళ్యాణం చూతము రారండి

– ముస్తాభైన రామాలయాలు, హనుమాన్ దేవాలయాలు
– ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ ధర్మకర్తలు





**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్05(ప్రజాజ్యోతి):** శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్ పెట్,తాండూర్ గ్రామాలల్లోని రామాలయంలో సీతారాములు కల్యాణ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆయా ఆలయాల ధర్మకర్తలు తెలిపారు. తాండూర్ గ్రామంలోని రామాలయంలో ఆలయ ధర్మకర్త కొమ్మ దత్తు,కొమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గోపాల్ పెట్ రామాలయంలోని ధర్మకర్త మొలుగు అంజయ్య గుప్త ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం వేడుకలను నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాములు కళ్యాణం వైభవంగా నిర్వహిస్తామని. అందులో భాగంగా నేడు శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా సీతారాముల కళ్యాణంకు రామాలయం నుండి సీతారాముల ఉత్సవ మూర్తులను పల్లకిలో ప్రధాన విధుల గుండా ఊరేగింపుగా ఆలయానికి తీసుకొచ్చి వేదామూర్తులైన బ్రహ్మణోత్తముల వేద మంత్రాల మధ్య కళ్యాణం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. సీతారాముల కళ్యాణం కోసం భక్తుల సౌకర్యార్థం మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదలు స్వీకరించాలని వారు కోరారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ జయంతి కార్యక్రమం




**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్ పోలీసు కమీషనరేట్ కార్యాలయంలో సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు అదనపు పోలీస్ కమీషనర్ (ఎ. ఆర్) రామచంద్ర కార్యాలయ అధికారులు, సిబ్బందితో కలిసి బాబు జగ్జివన్ రామ్ 117వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డి. సి. పి ( ఎ. ఆర్ ) మాట్లాడుతూ 1908 ఏఉప్రిల్ 5న బీహార్ రాష్ట్రంలోని షాబాద్ జిల్లా జిల్లా చంద్వా గ్రామంలో జన్మించారు. అతడు ముట్టుకున్న కుండలో నీటిని తాగడానికి ఆధి పత్య కులాల విద్యార్థులు నిరాకరించడంతో మొదటిసారి అంటరానితనానికి గురయ్యాడు. సామాజిక, రాజకీయ, బానిసత్యంపై జీవితాంతం,యుద్ధం చేసిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్. స్వరాజ్య ఉద్యమంతో పాటు దేశ పునర్నిర్మాణంతో ముడిపడిన ఆయన జీవితం రాజకీయ, సామాజిక, చారిత్రక ప్రాధాన్యత కలిగిందన్నారు. ఈ కార్యాక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,సి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ సతీష్,రిజర్వు ఇన్స్పెక్టర్స్ తిరుపతి (అడ్మిన్),శ్రీనివాస్ (వెల్ఫేర్),శేఖర్ బాబు,ఆఫీస్ సూపరింటెండెంటులు శంకర్, బషీర్,సి.సి.ఆర్.బి సిబ్బంది,ఐ.టి కోర్ సిబ్బంది, పోలీస్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, సెంట్రల్ కాంప్లైంటు సెల్ సిబ్బంది,స్పెషల్ పార్టీ సిబ్బంది హెూమ్ గార్డ్సు సిబ్బంది పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా మంటలు.. స్కార్పియో వాహనం దగ్ధం.



**కామారెడ్డి రూరల్ ప్రజాజ్యోతి ఏప్రిల్ 05** కామారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని క్యాసంపల్లి దగ్గర శనివారం తెల్లవారుజామున ఓ స్కార్పియో వాహనంలో మంటలు వచ్చి తగులబడిందని దేవున్ పల్లి ఎస్ఐ రాజు తెలిపారు. భువనగిరి నుండి బడాపహాడ్ దర్గాకి వెళ్తుండగా క్యాసంపల్లి దగ్గర వాహనంలో పొగలు రాగా అందులోని ప్రయాణికులు దిగిన కాసేపటికే మంటలు చెలరేగాయని, ఈ ఘటనలో ఎవరికి ఏమి కాలేదని వాహనం కాలిపోయిందని తెలిపారు. ప్రయాణికులు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది.

## కోదండరామాలయం అభివృద్ధికి 10,000 విరాళం అందజేత



**ప్రజా జ్యోతి ఆర్ సి బీర్కూర్ 05** బీర్కూర్ మండల కేంద్రంలోని కోదండరామాలయం అభివృద్ధి కొరకు శనివారం బీర్కూర్ కు చెందిన యాట పర్వయ్య, నారం గంగారాంలు ఒక్కొక్కరు 5000 రూ. ఐదు వేలు ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మేకల విట్టల్, యామ రాములు, బస్వరాజ్, వీరేశం, ప్రసాద్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రాం 118జయంతి వేడుకలు నిర్వహించిన ఎమ్మార్పీఎస్ నాయకులు బంగారు రవి



**ప్రజా జ్యోతి ఆర్ సి బీర్కూర్ 05** బీర్కూర్ మండలం కేంద్ర లోని బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని పురస్కరించుకొని బీర్కూర్ కామప్ప కూడలిలో %ఎతీజూం% నాయకులు బంగారు రవి పూలమాల వేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయేదుడీగా, సంఘ, సాంస్కృతికుడిగా తన పరిపాలన యావత్ భారత దేశనికి విశేష సేవలు అందించరాని మాజీ , ఉప ప్రధాని అణగారిన వర్గాల ఆశజ్యోతి డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ 27ఏళ్ళు కె రాజకీయం లోకి రావడం హర్షించ దగ్గ విషయమన్నారు , ఈ కార్యక్రమములో ఎమ్మార్పీఎస్ నాయకులు బంగారు రవి విరపూర్ మాజీ సర్పంచ్ సాయిరాం, సాయిలు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, సర్పంచ్, గంగారాం, హన్మండ్లు, మాజీ ఎంపీటీసీ వీరేశం, రమేష్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

## పిట్లం జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శం

– ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత్ రావు





**పిట్లం ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి)** పిట్లం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత్ రావు శనివారం మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ నేటి తరానికి ఆదర్శప్రాయుడని కొనియాడారు. ప్రతి ఒక్కరు ఆయన సిద్ధాంతాలను పాటించాలని తెలియజేశారు. దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమ కోసం అలుపెరుగని కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో హన్మండ్లు, మోహన్ రెడ్డి, రాంరెడ్డి, బొడ్ల రాజు, నజీర్, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రాం కు మరసం నివాళి

సిద్దిపేట ప్రజాజ్యోతి:
దేశానికి బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలు అనిర్వచనీయమైనవని మంజీరా రచయితల సంఘం అభిప్రాయపడింది. బాబు జగజీవన్ రాం జయంతి ని పురస్కరించుకొని పట్టణం లోని బ్లాక్ ఆఫీస్ చౌరస్తా లోని బాబు జగ్జీవన్ రాం విగ్రహానికిమంజీరా రచయితల సంఘం అధ్యక్షులు కె. రంగాచార్య, ప్రధాన కార్యదర్శి సిద్దెంకి యాదగిరి, తెలంగాణ



వికాస సమితి అధ్యక్షులు నందిని భగవాన్ రెడ్డి, తెలంగాణ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్నాల బాలయ్య తదితరులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటం లో జగ్జీవన్ రాం గొప్ప పాత్ర నిర్వహించాడని తెలిపారు.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక దేశ ఉప ప్రధానిగా దేశ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని తెలిపారు.. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం లో బాబు జగ్జీవన్ రాం ఎంతో కృషి చేశాడని చెప్పారు దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్థాయి గా నిలిచిఉంటాయని పేర్కొన్నారు.

## సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

### బిజెపి జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్

సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :
అణగారిన వర్గాల అభ్యున్నతి,సామాజిక సమానత్వం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి బాబు



జగ్జీవన్ రామ్ అని బిజెపి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు.జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా శనివారం పట్టణం లోని బిజెఆర్ చౌరస్తా వద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి బిజెపి శ్రేణులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్ర ఉద్యమంలో,స్వాతంత్రం వచ్చాక ఆధునిక భారతదేశ నిర్మాణంలోనూ స్ఫూర్తిమంతమైన సేవలు అందించారని కొనియాడారు.కేంద్రంలో 30 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వర్తించి పదవులకు వన్నెతెచ్చిన నాయకుడు అన్నారు.సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘసంస్కర్త అని కీర్తించారు.నేటి తరం యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి,బాసం గారి వెంకట్,వీరారెడ్డి,తోడుపునూరి వెంకటేశం,అన్నసారం సురేష్,వర ప్రసాద్,బొడ్డు సునీల్,కెమ్మసారం సంతోష్,వేణు,కసనగట్టు సంతోష్,కిష్ణ,ఎయిర్టెల్ వెంకట్,అభి,కనకరాజ్,శివకుమార్, బందరం కనకరాజు,మహేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గరీబోళ్ళు సైతం సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

తొగుట ఏప్రిల్05( ప్రజా జ్యోతి) :
మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నాడు నేడు గరీబోళ్ల జీవితాల్లో వెలుగులు నింపే ప్రభుత్వం



ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ ప్రభుత్వమే అని. గ్రామ ప్రజల తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పాత్కూల లీలాదేవి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ కంకణాల నరసింహులు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్,గ్రామ పార్టీ అధ్యక్షులు ఓలపు నారాయణ, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు ప్రవీణ్, ఇందిరామ్మ కమిటీ సభ్యులు స్వామి చరణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్, సాజిద్, డీలర్, సత్యం, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శం

### మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట ఏప్రిల్05 (ప్రజా జ్యోతి): మాజీ ఉప ప్రధాని డా::జగ్జీవన్ రామ్ జీవితం భావితరాలకు ఆదర్శనీయమని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి ని పురస్కరించుకుని మండలంలోని తుక్కాపూర్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి, జాతికి ఆయన చేసిన సేవలను మననం చేసుకున్నారు.



ఈసందర్భంగా మాట్లాడుతూ చిరుప్రాయం లోనే ఎమ్మెల్యే గా ఎన్నికై, బీహార్ రాష్ట్ర మంత్రిగా పనిచేసి సుదీర్ఘకాలం కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ దళిత, పీడిత, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన స్ఫూర్తితో నే సీఎం కేసీఆర్ దళితుల అభ్యున్నతి కోసం దళితబంధు పథకాన్ని అమలు చేస్తున్నారని తెలిపారు. కాంట్రాక్టు పనుల్లో, నామినేటెడ్ పోస్టుల్లో దళితులకు రిజర్వేషన్లు కల్పించడం జరిగిందన్నారు. దేశానికి రెండు కళ్ళుగా అంబేద్కర్, జగ్జీవన్ రామ్ లు చరిత్ర లో నిలిచిపోయారని సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర సచివాలయంకు అంబేద్కర్ గారి పేరు ను కేసీఆర్ నామకరణం చేసి..స్ఫూర్తి నింపారని ఆయన తెలిపారు.. దళిత, పీడిత వర్గాల అభ్యున్నతికి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని, మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు చిలువేరి మల్లారెడ్డి, బక్క కనకయ్య, వేల్పుల స్వామి,బోధనం కనకయ్య, కంది రాంరెడ్డి, సుతారి రమేష్, చెరుకు లక్ష్మారెడ్డి, చిక్కుడు రమేష్, స్వామి, ఎల్లం, మంగ నర్సింలు, అరుణ్ కుమార్, నంధారం వెంకట్ గౌడ్, నరేందర్ గౌడ్, అనిల్, బైరా గౌడ్, బాలరాజు, మంగ యాదగిరి, నంట పరమేశ్వర్ రెడ్డి, బండారు రమేష్ గౌడ్, అనిల్, ప్రభాకర్ రెడ్డి, రాఘవులు, బాలరాజు, కనకయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### -మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట ఏప్రిల్05( ప్రజా జ్యోతి):
ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున తరలివెల్లి విజయవంతం చేయాలని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాలతో బహిరంగ సందర్భంగా తొగుటలో నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బి ఆర్ ఎస్ కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రత్యేక రాష్ట్ర సాధనలో తెలంగాణ అభివృద్ధి లో బి ఆర్ ఎస్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు. బహిరంగ సభకు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు .తొగుట మండలం నుండి 2500 మందిని బహిరంగ సభకు తరలించడం జరుగుతుందన్నారు. 27న బహిరంగ సభకు వెళ్లే ముందు అన్ని గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి బయలు దేరడం జరుగుతుందన్నారు.కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ కె హరికృష్ణా రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు, మార్కెట్ చైర్మన్ లు బోధనం కనకయ్య, బక్క కనకయ్యలు, నాయకులు వేల్పుల స్వామి, కంది రాంరెడ్డి, సుతారి రమేష్, చెరుకు లక్ష్మారెడ్డి, చిక్కుడు రమేష్, స్వామి, ఎల్లం, మంగ నర్సింలు, అరుణ్ కుమార్, నంధారం వెంకట్ గౌడ్, నరేందర్ గౌడ్,



అనిల్, బైరా గౌడ్, బాలరాజు, మంగ యాదగిరి, మధుసూదన్ రెడ్డి, రాఘవులు, శ్రీనివాస్, నంట పరమేశ్వర్ రెడ్డి, బండారు రమేష్ గౌడ్, అనిల్, ప్రభాకర్ రెడ్డి, బాలరాజు, రాజిరెడ్డి, కనకయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### రాయపోల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వర శర్మ

రాయపోల్, ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):
ఈనెల 27న హన్మకొండ జిల్లాలోని ఎల్కతుర్తి లో జరిగే బి ఆర్ ఎస్ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభకు మండలం నుండి పెద్ద ఎత్తున



తరలివెల్లి విజయవంతం చేయాలని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ,మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి గారి ఆదేశాలతో రాయపోల్ మండల కేంద్రంలోని మండల నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం అంటేనే ఉద్యమాల గడ్డ అని, నాటి తెలంగాణ పోరాటం నుండి నేటివరకు అడుగడుగునా బిఆర్ఎస్ కు ప్రజలు జేజేలు పలుకుతున్నారన్నారు. తెలంగాణ ఉద్యమంలో,ప్రత్యేక రాష్ట్ర సాధనలో, తెలంగాణ అభివృద్ధి లో బిఆర్ఎస్ పార్టీ క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. 25 ఏళ్ల పార్టీ ఆవిర్భావ వేడుకలు పండుగలా నిర్వహించాలని కోరారు.బహిరంగ సభకు పార్టీ శ్రేణులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బహిరంగ సభకు రాయపోల్ మండలం నుండి ప్రతి గ్రామం నుండి100 తరలి రావాలని అన్నారు. రాబోయే రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లింగాయపల్లి యాదగిరి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ అహ్మద్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి ,రాయపోల్ మండలం బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు వెంకట్ గౌడ్ ,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్, కల్లూరి శ్రీనివాస్ ,మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, నవీన్ గౌడ్ ,భార్గవ్ ,శ్రీధర్ ,మురళి గౌడ్ ,చింతకింది మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

టేక్మాల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి):
మండల పరిధిలోని బొడ్మట్ పల్లి గ్రామ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



అనంతరం స్వీట్లు, పండ్లు పంచి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ.. మనం ప్రతి ఏటా ఐదవ తేదీన ప్రముఖ జాతీయ నాయకుడు మరియు సామాజిక న్యాయం కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి నిర్వహించుకుంటాం. బాబుజీ అని ముద్దుగా పిలవబడే ఆయన జీవితం సందేశం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి బీహార్ లోని చాంద్వాలో ఒక దళిత కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రామ్ చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొన్నారు. వివక్షను ఎదుర్కొన్నప్పటికీ అతను విద్యను అభ్యసించడం ఆపలేదు. చదువుకునే సమయంలో వివక్షను ఎదుర్కొన్న సంఘటనలు సామాజిక అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడాలనే అతని దృఢ సంకల్పానికి ఆజ్యం పోశాయి. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో బాబు జగ్జీవన్ రామ్ కీలకపాత్ర పోషించారు. దేశ చరిత్రలోనే 30 సంవత్సరాలు కేంద్ర క్యాబినెట్ మంత్రిగా చేసిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ గారిది అని వారు కొనియాడారు.అత్యంత గౌరవనీయమైన దళిత నాయకులలో ఒకరైన బాబు జగ్జీవన్ రామ్ 1971 భారత్-పాకిస్తాన్ యుద్ధ సమయంలో భారత రక్షణ మంత్రిగా పనిచేశారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగినా 1952 నుండి ఆయన చనిపోయే వరకు పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నారు. అజాత శత్రువుగా భారత రాజకీయ సామాజిక రంగాలలో వెలుగొందిన బాబు జగ్జీవన్ రామ్ తన 78వ ఏటా కన్నుమూశారు. ఆయన చూపిన సంస్కరణలు మార్గాలను గుర్తు చేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ సంఘం అధ్యక్షులు గంగమొల్ల శంకరయ్య, ఉపాధ్యక్షులు దప్పు పెంటయ్య, కొటంగారి పాపయ్య,గ్రామ పెద్దలు కలాలి ధనుంజయ గౌడ్, నాయకులు చీలపల్లి రవిశంకర్, కంకర భరత్ భూషణ్, ఘటంగారి ఈశ్వరప్ప, కునదొడ్డి బాలరాజ్, కంకర బీరప్ప,బేగరి దామోదర్, తలారి మందిర్,కొటంగారి శంకరయ్య,దప్పు దేవయ్య, కోళ్లపల్లి శ్రీనివాస్, దానంపల్లి పోచయ్య, కొటంగారి మల్లయ్య,జమీర్, సలావుద్దీన్, కంకర చెన్నయ్య, కంకర బీరప్ప, కంకర డాకేష్, గడ్డం దుర్గయ్య,ఈ. శేఖర్, విశ్వేశ్వర్ ,కరీం ,లక్ష్మయ్య,నాగయ్య,కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

### సమసమాజ నిర్మాణానికి అవిశ్రాంతంగా పోరాటం చేసిన దళితజాతి ముద్దు బిడ్డ మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ ఏ చంద్రశేఖర్

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ ):
నియోజకవర్గం కోహీర్ మండలంలోని చింతలగట్టు చౌరస్తా వద్ద మహనీయుడు డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ



మంత్రివర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ అనంతరం వారు మాట్లాడుతూ... భారత దేశ పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక కాలం పార్లమెంటే రియన్ గా పని చేసిన ప్రజా హృదయ భ్రాత బాబు జగ్జీవన్ రామ్ అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు రామలింగారెడ్డి గారు, మాజీ ఎంపీటీసీ మల్లన్న పాటిల్ గారు, హుగ్గేలి రాములు గారు, ఎయంసి డైరెక్టర్ అశోక్ గారు,ఎస్సి సెల్ అధ్యక్షులు అనిల్, ఐఎన్ టియుసి (ఎఫ్) రాజ్ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు మల్లికార్జున్, అశోక్, ముర్తుల్, జగదీష్ స్వామి, మునీర్, ఆశ్రఫ్, ఇక్బాల్, తతిధర నాయకులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి ఆలయంలో హైకోర్టు న్యాయమూర్తుల ప్రత్యేక పూజలు


జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ ):
ఝరాసంఘంలోని కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయంలో హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుధా, అనిల్ కుమార్ లు శనివారం ప్రత్యేక పూజలు



నిర్వహించారు. దేవాలయ అర్చకులు వీరికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ఈవో శివ రుద్రప్ప హైకోర్టు న్యాయ మూర్తులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి భవానిచంద్ర పాల్గొన్నారు.

## ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ ): ఝరాసంగం మండల కేంద్రం ఎంపిడిఓ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావు గారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎంపిడిఓ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ కార్యక్రమములో హద్నూర్ హెచ్ఎం అమృత్ సార్, ఎపిఓ రాజ్ కుమార్,



బర్దిపూర్ మాజీ ఎంపీటీసీ రాజ్‌కుమార్, మాజీ సర్పంచ్ పెంటయ్య, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు, డాక్టర్ జాన్ శ్రీకాంత్, బహుజన సంఘర్షణ సమితి అధ్యక్షులు చింతలగట్టు శివరాజ్, నాయకులు మాటూర్ రాజ్‌కుమార్, డప్పుర్ సంగమేష్, శ్రీకాంత్ రెడ్డి, వై నగేష్, ఎం విష్ణు, రాజేందర్,పాండు ముదిరాజ్,, సోషల్ మీడియా దిగంబర్,మోనిరిటీ యూత్ వైస్ ప్రెసిడెంట్, ప్రవీణ్ మరియూ ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, నాయకులు, వివిధ సంఘ నాయకులు తదితరులు పాల్గోని డాక్టర్ బాబు జగ్జీవన్ రావు చిత్ర పటానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు.

## పేదలు సైతం సన్నబియ్యం తినాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### రాయపోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తప్పేట సుధాకర్

రాయపోల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభిస్తున్న ఉచిత సన్న బియ్యం పథకంను రాయపోల్ మండలం మంతూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పేట సుధాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ను ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ పాలనల్లో అనక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేడు అక్రమార్కుల దోపిడికి కళ్లెం వేసి పేదోని



కడుపు నింపుతుండని. శ్రీమంతుడు తినే సన్నబియ్యం బువ్వను తెలంగాణ రాష్ట్రంలోని పేద వర్గాలకు తినిపిస్తున్న ఘనత ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి దక్కిందని అన్నారు ఏదైనా పేదోళ్లకు ఒక గొప్ప సంక్షేమం అందాలి, నలుగురిలో గౌరవంగా ఉండాలి అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని రేవంత్ రెడ్డి మరొకసారి చూపిస్తున్నారు. నేటి నుండి రాష్ట్రంలో మూడు కోట్ల 10 లక్షల రేషన్ కార్డు ఉన్నవాళ్లు అందరూ ఈ సన్న బియ్యం పొందబోతున్నారు. తెలంగాణలోని తెల్ల రేషన్ కార్డులో పేరున్న ప్రతి ఒక్కరికి ఆరు కిల్లోల సన్నబియాని ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కిష్టయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సతీష్ చందు కార్యకర్తలు గ్రామస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

రాయపోల్, ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి:
సంఘసంస్కర్త,స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలు రాయపోల్ మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుర నర్సింలు, మండల అధ్యక్షులు అయ్యగల్ల రవి,మాజీ సర్పంచ్ రామొల్ల స్వామి, గ్రామ అధ్యక్షులు తుడు%శీ% స్వామి, నాయకులు ప్రశాంత్, ఎల్లయ్య, ప్రకాష్, చంద్రం, నర్సింగ రావు, యాదగిరి, నర్సింలు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## డా.బాబు జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు

### స్వాతంత్ర సమర యోధుడు రిజర్వేషన్ల పరిరక్షుడు పస్తాపూర్ జగ్జీవన్ రాం కూడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వేడుకలు

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ ):
అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు స్వాతంత్ర సమర యోధుడు దళిత ఉద్యమ నేత, రిజర్వేషన్ల పరిరక్షుడు, ఆధునిక భారతదేశ సమగ్రాభి వృద్ధికి పునాదులు వేసిన వైతాళికుడు డా.బాబూ



జగ్జీవన్ రామ్ దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన, మీ మేలును మేము మరువ లేమయ్య, మీరు ఎల్లప్పుడూ మామదిలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అందుకే మీరు జగతికే జగ్జీవం అయ్యారు. భారతదేశం లో అత్యధిక కాలం కేంద్ర మంత్రిగా పనిచేసిన అపజయంలేని రాజకీయ నాయకుడు డా బాబు జగ్జీవన్ రామ్. అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్ల ను రక్షణ కవచంలా మారి కాపాడిన బాబు జగ్జీవన్ రామ్ ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ మాదిగ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్, జయరాజు మాదిగ మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, టింకు మాదిగ జహీరాబాద్ మండల అధ్యక్షులు, సుకుమార్, ప్రశాంత్, కిట్టు, సుందర్ రాజ్,అనిల్, జనార్ధన్, పుత్రాజ్, సుదర్శన్, అశోక్, మేషక్,నిర్మల్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యాలయంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

జహీరాబాద్, ఏప్రిల్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )
భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు ఝరాసంగం మండల కేంద్రమైన గ్రామపంచాయతీలో ఘనంగా జరిగాయి. ప్రముఖులు ఆయన చిత్రపటాన్ని స్పెషల్ ఆఫీసర్ హర్షవర్ధన్ రెడ్డి గ్రామ కార్యదర్శి వీరన్న



పటేల్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని పలువురు నాయకులు కొనియాడారు. అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని వెల్లడించారు. జగ్జీవన్‌రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్ సాబ్ సంగమేశ్వర్ నర్సింలు మోహన్ ఏ వన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి ఘనంగా జయంతి వేడుకలు



**యాలాల్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం దేవనూరు గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా యువ నాయకులు మాట్లాడుతూ భారతదేశానికి ఉప ప్రధానిగా పనిచేయడం జరిగిందని గుర్తు చేశారు అదేవిధంగా స్వతంత్ర పోరాటంలోపాల్గొనడం జరిగిందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కాసిం ప్రవీణ్ కుమార్ మెట్లు కృష్ణ బందప్ప అమరేశ్వర్ నవీన్ కుమార్ జానీ రాజు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

## పేదల సంక్షేమం కోసమే రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుంది

◆ ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు నేరుగా ప్రజలకే అందుతాయి



**యాలాల్ ఏప్రిల్ 5 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఏ భీమయ్య రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసమే పని చేయడం జరుగుతుందని అన్నారుగత ప్రభుత్వాలు 10 సంవత్సరాల్లో చేయని సంక్షేమ కార్యక్రమాలు 15 నెలల్లోనే చేపట్టడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో అమర్నాథ్ రెడ్డి బలిజ వీరభద్రం పోరాడి జగదీష్ రమేష్ కొత్త ఇంటి నరసింహులు కురవ రాములు వంగ వెంకట్ రెడ్డిసుర్క శ్రీధర్ లడ్డ లక్ష్మప్ప మహిళలు పాల్గొన్నారు

## ఎంపి నిధులతో సిసి రోడ్డు నిర్మాణం



**పరిగి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి మండలం లోని పోల్కంపల్లి గ్రామంలో శనివారం ఎంపీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి భీమయ్య ముదిరాజ్, పోల్కంపల్లి బూత్ అధ్యక్షులు మల్లేష్, మాజీ బూత్ అధ్యక్షులు, హరీశ్వర్ రెడ్డి, వీరేషం మోహన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, నవీన్ కుమార్, శ్రీకాంత్, రాఘవేందర్, గ్రామ బిజెపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యను పరిష్కరించిన పరిగి ఎమ్మెల్యే

కృతజ్ఞతలు తెలిపిన పూడూరు మండల్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మోహిన్ పాషా



**పూడూర్ 05 (ప్రజా జ్యోతి) :** పూడూరు మండల కేంద్రంలోని కీరవెల్లి గ్రామం లో గత 15 రోజుల నుండి విద్యుత్ సరపరలో హై వోల్టేజ్ ఉండడం వల్ల ట్రాన్స్ఫార్మర్ కాలిపోవడం జరిగింది. ఈ విషయం పూడూర్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ మోహిన్ పాషా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. కేరవెల్లి గ్రామంలో ప్రజలు 15 రోజుల నుండి అంధకారంలో నివసిస్తున్నారని ఎమ్మెల్యే గారితో చెప్పడం జరిగింది.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఏఈ తోని మాట్లాడి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయాలని కొనడంతో ఏఈ తక్షణమే స్పందించి నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. మళ్లీ విద్యుత్ సమస్య రాకూడదని ఏ ఈ తో ఫోన్లో మాట్లాడడం జరిగింది. నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుతో గ్రామస్తులు ప్రజలు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామంలో ఏ సమస్య వచ్చినా నేను ఉన్న అనే విషయం నా దృష్టికి తీసుకువస్తే ఖచ్చితంగా పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి: కైతాపురం జితేందర్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి,బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని,బీజేపీ నాయకులు పవన్ కుమార్ ఆధ్వర్యంలో హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఇంజనీర్స్ ఎంక్లేవ్‌లో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారు. బడుగు,బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహానుభావులు,గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు, జాతీయ నాయకుడిగా,పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారు అని పేర్కొన్నాను, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ గారు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి గారు, మాజీ కౌన్సిలర్ రమణయ్య,సీనియర్ నాయకులు, శ్రీనివాస్ యాదవ్, అశోక్, రవి ముదిరాజు, పాలం శ్రీనివాస్, రాజు ముదిరాజ్ ,నరసింహ యాదవ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా హత్య కేసులో ఇద్దరు నిందితుల అరెస్ట్

• రిమాండ్‌కు తరలించిన పోలీసులు • రూ.6వేల కోసం ప్రాణం తీశారు
• వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి - డీఎస్పీ బాలకృష్ణారెడ్డి







**తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలంలో గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైన కేసులో ఇద్దరు నేరస్తులను పట్టుకుని రిమాండ్ కు తరలించారు. శనివారం రోజు తాండూరు డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఈనెల 2న పెద్దేముల్ మండల కేంద్రానికి సమీపంలో గల నాలాలో యశోద అనే మహిళాను హత్య చేసిన ఇద్దరు వ్యక్తులు తప్పించుకు తిరిగే క్రమంలో తాండూరు డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి రూరల్ సిఐ నగేష్ ల నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి కేసును చేదించినట్లు ఎస్పీ నారాయణ రెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నేరస్తురాలు అనితకు ఇవ్వవలసిన ఆరువేల కోసమే ఈ హత్యకు పాల్పడినట్లు పోలీసులు నిర్ధారించారు. పెదేముల్ పంచాయతీ కార్యదర్శి లాలయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పెద్దేముల్ పోలీసులు దర్యాపులో భాగంగా మృతురాలికి సంబంధించిన ఫోటో, ఆమె చేతిపై పచ్చ బొట్టుతో ఉన్న యశోద అనే గుర్తింపు ఆధారంగా సోషల్ మీడియా, పత్రికలలో వచ్చిన ఆధారాల మేరకు మృతురాలి పెద్ద కుమారుడు అశోక్ అనే వ్యక్తి గుర్తుపట్టినట్లు చెప్పారు. తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిలో భద్రపరిచిన శవాన్ని చూసిన ఆమె కుమారుడు మృతి చెందింది తన తల్లి ఈర్లపల్లి యశోద అని బొంరాసపేట్ మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందినదిగా పోలీసులకు తెలపడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు ప్రకటించారు. మృతురాలు యశోద పరిగి పట్టణ కేంద్రంలో కూలీ పనులు చేసుకుని జీవనం సాగించే క్రమంలో పరిగి మండలం రాంరెడ్డి పల్లి తండాకు చెందిన అనిత,దోమ మండలం ఊట్పల్లి గ్రామానికి చెందిన గోపాల్ లతో కలిసి కొంత కాలం క్రితం మాట్లాడినట్లు వచ్చిన సమాచారాన్ని సేకరించిన పోలీసులు వారిద్దరిని అదుపులోకి తీసుకుని విచారించ డంతో అసలు విషయం బయట పడిందని చెప్పారు.హత్యకు పాల్పడిన నిందితులలో ఏ1 నేరస్తుడు బోలా గోపాల్ , ఏ2 నేరస్తు రాలిగా ఉన్న పాల్య అనిత ను విచారించగా ఇద్దరూ కలసి చేసిన నేరాన్ని అంగీకరించారని చెప్పారు. మృతురాలు యశోద, ఏ 2 నేరస్తు రాలు అనిత నుంచి కొంత కాలం క్రితం రూ 6వేల రూపాయలు చేతి బదులుగా తీసుకొని ఎన్నిసార్లు అడిగినా తిరిగి ఇవ్వనందున తన డబ్బులు వసూలు చేసుకునేందుకు, తనతో అక్రమ సంబంధం ఉన్న ఏ 1 నేరస్తుడు గోపాల్ ని సహాయంతో హత్య చేసినట్లు చెప్పారు. ఇద్దరు నేరస్తుల వద్ద నుండి వెండి కడియాలు ముక్కు పుడకలు,ఓ సెల్ ఫోన్, బంగారు నల్లపూసల దండను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. ఇట్టి కేసులో కీలకంగా పనిచేసిన డీఎస్పీ, సీఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందిని ఎస్పీ నారాయణరెడ్డి అభినందించారు.

# డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 115వ జయంతిలో పాల్గొన్న పీఏసీ చైర్మన్ గాంధీ



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి) :** స్వాతంత్ర సమర యోధుడిగా సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్‌లో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డాక్టర్ బిఆర్ అంబెద్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధు డిగా, సంఘ సంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డా బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడు అని, ఆయన సేవలు దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని,ఆత్మ విశ్వాసమే ఆయుధంగా దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు, అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు, ఆయన జయంతిని భారతదేశంలో సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామని. ఈ తరం ప్రజలకు ఆదర్శప్రాయం ఆయన జీవితం అని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు. అదేవిధంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శవంతులు, నిబద్ధత సచ్చీలత, దళిత జనోద్ధరణ కృషీవలడు, స్వేచ్ఛ సమానత్వం, సామాజిక న్యాయం సౌభ్రాతుత్వంపై దేశ ప్రజలను చైతన్యం చేసి, నిమ్న వర్గాల నుండి ఉన్నత స్థానాలను అధిరోహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ పరిపాలన దక్షత అనుభవాలు,సామాజిక న్యాయం కోసం ఆయన కృషిని గుర్తు చేసుకుంటూ అందరూ ఆదర్శంగా తీసుకోవాలని. అలాగే చిన్న రాష్ట్రాల ద్వారా దేశం అభివృద్ధి చెందుతుం దని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో చేర్చిన విషయాన్ని గుర్తుచేశారు. మహనీయుల ఆశయాలు నెరవేర్చే విధంగా అలాగే ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి ఆశయ సాధన కోసం కృషి చేయాలని,అదేవిధంగా ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన జీవిత ఆశయాల సాధన కోసం అందరం పునరకితం అవుదామని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

### ఐఏపీబీ ఆగ్నేయాసియా ప్రాంతీయ అధ్యక్షునిగా

# ఎన్నికైన ఎల్‌వీపీఈఐ డాక్టర్ రోహిత్ ఖన్నా



Dr Rohit Khanna
Network Director for Public Health,
L V Prasad Eye Institute

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (ప్రజాజ్యోతి):** ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్‌లో ప్రజారోగ్య నెట్‌వర్క్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డా రోహిత్ ఖన్నా, 'ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్‌నెస్ (ఐఏపీబీ)'కి ఆగ్నేయాసియా ప్రాంతీయ అధ్యక్షునిగా మరోమారు ఎన్నికయ్యారు. 1975లో స్థాపించబడిన ఐఏపీబీ ఓ ప్రముఖ కంటి ఆరోగ్య సంస్థ.ఇది ప్రపంచవ్యాప్తంగా 250కంటే ఎక్కువ సంస్థలు సభ్యులుగా ఉన్న సమాఖ్య. ఈ సమాఖ్యలో అంతర్జాతీయ దాతృత్వ సంస్థలు,కంటి ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వృత్తిపరమైన సంస్థలతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి.ఐఏపీబీ ప్రాంతీయ అధ్యక్షునిగా,డాక్టర్ ఖన్నా ఐఏపీబీ గ్లోబల్ ఆఫీస్ సమన్వయంతో, సార్వత్రిక కంటి ఆరోగ్య ఆవశ్యకతను సమర్థించడానికీ, నివారణ యోగ్యమైన అంధత్వాన్నీ, దృష్టి లోపాన్నీ అరికట్టడంతో ప్రాంతీయ-జాతీయ కార్యకలాపాలను బలోపేతం చేయడానికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలోని వాటాదారులతో కలిసి పనిచేస్తారు.ప్రాంతీయ అధ్యక్షులు ఐఏపీబీ ట్రస్టీలుగా కూడా సేవలందిస్తారు, ఆ రకంగా ఐఏపీబీ వ్యూహరచనకు, పాలనకూ ప్రపంచవ్యాప్తంగా దోహదపడతారు.కంటి ఆరోగ్య అనుకూలవాదనలో గ్లోబల్ లీడరైన ఐఏపీబీ అజెండాను ఆయన ముందుకు తీసుకెళ్ళటానికి కృషిచేస్తారు. అందుకు గాను,వరల్డ్ సైట్ డే డబ్ల్యుఎస్‌డి లాంటి ప్రచార కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. అంతేకాక 2030 ఇన్ సైట్, యూఎన్ ఫ్రెండ్స్ ఆఫ్ విజన్ గ్రూప్, విజన్ 2020, విజన్ ఫర్ ది కామన్వెల్త్‌లాంటి కార్యక్రమాలకు ఆయన నేతృత్వం వహిస్తారు. ఐఏపీబీ ఆగ్నేయాసియా సభ్య దేశాలలో బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, ఇండోనేషియా, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మాల్దీవ్స్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్, తైమూర్-లెస్టే ఉన్నాయి.డా రోహిత్ ఖన్నా డా రోహిత్ సి ఖన్నా, ఎల్‌వీపీఈఐ-గుళ్ళపల్లి ప్రతిభా రావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్‌లో ప్రజారోగ్య యూనిట్‌కు నెట్‌వర్క్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఆయన సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలకు నేతృత్వం వహించడంలోనూ, ఐఏపీబీతో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)లాంటి జాతీయ-అంతర్జాతీయ సంస్థలతో సమాలోచనలు జరపడంలోనూ విస్తృత అనుభవం కలిగి ఉన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

### చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య





**చేవెళ్ల ఏప్రిల్ 05(ప్రజా జ్యోతి) :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భారత పార్లమెంటులో 40 సంవత్సరాల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా,ఉప ప్రధానిగా వారు చేసిన సేవలు మరువలేనివి అన్నారు. ఆయన రాజకీయ జీవితం నేటి యువతకు ఆదర్శం అన్నారు. కులమతాలకు అతీతంగా సమాజ సేవకు కృషి చేసిన మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలను అన్ని కులాల వారు అన్ని మతాలవారు ఘనంగా జరుపుకోవాలని సూచించారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలకు ఆ మహనీయుని జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగి రెడ్డి, వైస్ చైర్మన్ రాములు, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మర్పల్లి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, లక్ష్మారెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ మంగళి యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఊరెంట ప్రవీణ్ కుమార్ మాదిగ, ప్రకాష్, బొప్పి శ్రీనివాస్, మాణిక్యం, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి కళ్ళలో ఆనందం

◆ సన్నబియ్యం పథకానికి విశేష స్పందన
◆ పేదల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి
◆ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి



**తాండూర్ ఏప్రిల్ 5 ప్రజా జ్యోతి :** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందని తాండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రోజు తాండూర్ మండలం గోనూర్ గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద సన్న బియ్యం తీసుకెళ్లడం కోసం లబ్ధిదారులు బారులు తీరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉదయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూనే తాజాగా ఉచిత సన్నబియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రతి పేదవాడికి అందించడం కోసం తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కృషి నిరంతరం ఉంటుందన్నారు. పేద కుటుంబాలకు కూడ కడుపునిండా అన్నం పెట్టాలనే సంకల్పం ఉండటంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకానికి నాంది పలికారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఒక్కొక్కరికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషకరమని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కట్టెల మున్నప్ప, గ్రామస్తులు నర్సి రెడ్డి, కట్టెల మల్లప్ప, కిషోర్, ఆనంద్, మల్లేష్, తుల్జప్ప, చంద్రప్ప, వినోద్, పరుశురాం, వెంకటప్ప, అనంతప్ప, బందెప్ప,లాలప్ప, శివప్ప, అశోక్, ఆనంతయ్య, ఖాసీం,గోవింద్, నర్సప్ప, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది బాబూ జగ్జీవన్ రామ్

• బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పట్టణము లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూలమాల వేసి ఘననివాళి అర్పించారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ సేవలను మాజీ ఎమ్మెల్యే గుర్తు చేస్తూ 'స్వాతంత్ర్యోద్యమ నేత, సంస్కరణవాది బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. పేదలు, శ్రామికులు, సామాన్యులు, అణగారిన వర్గాలకు సామాజిక, ఆర్థిక సమానత్వం అందించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలి, రవి కుమార్, ఎదిరే కృష్ణా, యువ నాయకులు బలాల, రఘు, అజర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి



**పూడూర్, ఏప్రిల్ 05 (ప్రజా జ్యోతి) :** పూడూర్ మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ సామాజిక సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అతని జీవితకాలంలో ఉప ప్రధానిగా కేంద్ర మంత్రిగా అనేక శాఖల పదవులు నిర్వహించి ప్రతిపక్ష నేతగా లోక్ సభ నేతగా దేశ ప్రజల కు అనేక సేవలకు అందించారని అన్నారు.1908 న బీహార్ లోని చాంద్వా గ్రామంలో జన్మించారని తన చిన్న నాటి కాలం నుండి ఎన్నో కష్టాలను ఎదుర్కొని సామాజిక న్యాయం కోసం అన్నగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి ప్రజాస్వామ్య వాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏం జంగయ్య, బిజెపి నాయకులు నవీన్ జోషి పంతులు,జిల్లా కౌన్సిల్ నెంబర్ శ్రీశైలం,బూత్ అధ్యక్షులు సుభాన్, బిజెపి సీనియర్ నాయకులు బుచ్చన్న, జి రవీందర్,సుభాన్ రెడ్డి,జి శ్రీనివాస్,విజయ్ కుమార్, రాజు,గ్రామస్తులు తదితరులు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**బషీరాబాద్ ఏప్రిల్ 05 ప్రజా జ్యోతి :** బషీరాబాద్ మండల కేంద్రంలో శనివారం రోజు ఎమ్మార్పీఎస్ భవనం నందు భారతదేశ మాజీ ప్రధాని స్వతంత్ర సమరయోధుడు సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, మండల ఎంఆర్పీఎస్ కమిటీ అధ్యక్షుడు నర్సింలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళి అర్పించారు, ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు కృష్ణ, మండల ఎంఆర్పీఎస్ అధ్యక్షుడు కొనిగేరి నర్సింలు, రాధాకృష్ణ, మాట్లాడుతూ పేదల పెన్నిధి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 1908 ఏప్రిల్ 5వ తేదీన బీహార్ రాష్ట్రం చంద్వా గ్రామంలో జన్మించారు, వీరు చదువుకున్న బాల్యంలోనే పాఠశాలల్లోని కుండలో నీళ్లు తాగనీయకుండా తోటి విద్యార్థులు కుల వివక్ష చూపారు. దానికి వ్యతిరేకత కుల వివక్షకు ఎంతో పోరాడాడని అన్నారు. చిన్న వయసులోనే ఆయన మంత్రి పదవి కావడం, జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తర్వాత బాబు జగ్జీవన్ రామ్ రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ వచ్చారని సూచించారు. 50 ఏళ్లు పాటు పార్లమెంట్ సభ్యుడిగా, 33 సంవత్సరాలు మంత్రిగా అనేక శాఖలు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఆకలితో ఏ ఒక్కరు మరుణించ కూడదని శపథం చేసిన అందరికీ అన్నం పెట్టిన మహానీయుడు బాబు జగ్జీవన్ రామ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, అంజిలప్ప, భీమప్ప, గోపాల్, రాజు యాదప్ప, మహాదేవప్ప, బసప్ప, శ్రీశైలం, మహాదేవప్ప, రాజు, విజయ్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి వార్తకు ప్రతిస్పందన

జగిత్యాల టౌన్,ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి)

ప్రజా జ్యోతి దినపత్రికలో తేదీ :-05-04-2024 శనివారం రోజున వెలువడిన కథనానికి





ప్రజాజ్యోతి

తీరుమారని బస్టాండ్

వెంటనే స్పందించిన అధికారులు.ఈ కథనానికి స్పందించి డిపో మేనేజర్ కల్పన వారి సిబ్బంది ఆధ్వర్యంలో బస్టాండు ఆవరణలో ఉన్న ప్రతి ఒక్క స్టాల్ ని సందర్శించి వాటిలో ఉన్న నకిలీ వాటర్ బాటిలను గుర్తించి వాటిని సీజ్ చేసి వారికి పెనాల్టీ విధించడం జరిగింది. ప్రయాణికులకు నాణ్యమైన సరుకులు అమ్మాలి అని ప్రతి ఒక దుకాణదారునికి చెప్పారు లేనిపక్షంలో ఇలాంటి నకిలీ వస్తువులు అమ్మితే తగు చర్యలు తీసుకోవాల్సి వస్తుంది అని దుకాణదారులను తెలిపారు. అలాగే బస్టాండ్ ఆవరణలో నో పార్కింగ్ జోన్ లో వాహనాలు పార్కింగ్ చేస్తున్న వారిని గుర్తించి,వాహనాలు పార్కింగ్ చేయకుండా చూస్తాము అని మా ప్రతినిధికి తెలిపారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో,ఏప్రిల్ 5, (ప్రజాజ్యోతి)

స్వాతంత్ర్య సమరయోధులు, సంఘ సంస్కర్త అలాగే సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు, భారత మాజీ ఉపప్రధానమంత్రి బాబూ






జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపియస్ జగ్జీవన్‌రామ్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్‌రామ్ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారు అన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ అన్నారు. ఆ మహనీయులను స్మరింస్తూ.మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.

## ఇళ్ళందకుంట రామాలయముకు ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం పక్షాన పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు

ధర్మపురి,ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి)

శ్రీరామ నవమి కల్యాణోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం వలే కరీంనగర్ జిల్లా లో అపర భద్రాద్రి గా పేరు గాంచిన ఇళ్ళందకుంట రామాలయముకు ధర్మపురి శ్రీ లక్ష్మీ



నరసింహ స్వామి వారి దేవస్థానం పక్షాన స్వామి వార్లకు పట్టువస్త్రాలు ముత్యాల తలంబ్రాలు శనివారం రోజు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ దేవస్థానం అధ్యక్షులు జక్కు రవీందర్, ధర్మ కర్తలు గుడ్ల రవీందర్, నేధునూరి శ్రీధర్, రాపర్తి సాయికిరణ్, ఏదులా పురం మహేందర్, స్తంభం కాడి గణేష్,బాదినేని వెంకటేష్, కొమురెల్లి పవన్ కుమార్, మందుల మల్లేష్,సంబెట తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,ముఖ్య అర్చకులు నంభి శ్రీనివాసాచార్యులు, జూనియర్ అసిస్టెంట్ వావిలాల తిరుపతి పాల్గొన్నారు.



# ఇందిరా భవన్ లో మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

జగిత్యాల్ టౌన్,ఏప్రిల్ 5,(ప్రజాజ్యోతి)



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.అనంతరం మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి మాట్లాడుతూ.జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని,ఆయన సేవలను కొనియాడారు.జగ్జీవన్ రామ్ సమతా వాది ప్రజాస్వామ్య వాది జవహర్ లాల్ నెహ్రూ తో సమానంగా సేవలు అందించారు.వ్యవసాయ, రక్షణ, ఏ మంత్రి పదవి చేపట్టిన ఆ మంత్రి పదవికే వన్నె తెచ్చారు.హరిత విప్లవం విజయవంతం చేయడంలో, కార్మికుల హక్కులు కల్పించ డం లో ఎనలేని కృషి చేశారు.జగ్జీవన్ రామ్ యుద్ధ నీతి తో పాకిస్తాన్ మరోసారి భారత దేశం వైపు కన్నెత్తి చూడకుండా చేశారు.బంగ్లాదేశ్ అవతారన లో ప్రధాన పాత్ర పోషించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో జాగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ కీలక పాత్ర పోషించి, రాష్ట్ర ఏర్పాటుకు బిల్లును ఆమోదింపజేశారు.బాబు జాగ్జీవన్ రామ్ పాలన దక్షత ను ఆదర్శంగా తీసుకోవాలి.బాబు జాగ్జీవన్ రామ్ తో వ్యక్తిగత పరిచయం ఉండడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.రాజ్యాంగ పరిరక్షణతో వాటి విలువలు పాటించాలి. ప్రభుత్వ విప్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఒకవైపు, అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం మరో వైపు బాబు జాగ్జీవన్ రామ్ కృషి చేశారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, మంత్రిగా, ఉప ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.ఏడాదిలోగా జగిత్యాల జిల్లాలో బాబు జాగ్జీవన్ రామ్ కాంస్య విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు.

## నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మపురి,ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి)

మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా శనివారం రోజున జగిత్యాల జిల్లా ధర్మపురి



పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త, రాజకీయ నాయకుడు జగ్జీవన్ రామ్ అని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి దళిత ఐకాన్ హోదాకు ఎదిగారని,1946లో జవహర్ లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్ లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారనీ,కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా,ఆహార, వ్యవసాయం,రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారనీ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

### రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

### రామగుండం కమీషనరేట్ లో ఘనంగా బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు

పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి),ఏప్రిల్ 5:

భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలు రామగుండము పోలీస్ కమీషనరేటులో ఘనంగా





జరిగాయి. రామగుండము పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా బాబూ జగ్జీవన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ .... భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... స్వరాజ్యం వచ్చాక ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని, గొప్ప రాజకీయ వేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవిత కాలం పోరాడారని, అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని అన్నారు. జగ్జీవన్‌రాం జీవిత పర్యంతం బడుగు వర్గాల అభ్యున్నతికై కృషి చేశారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా బాబూ జగ్జీవన్ రాం వేసిన బాటలు దేశాన్ని సురక్షితంగా ఉంచాయని అన్నారు. మనం అందరం కలిసి పని చేసి సమాజం ,రాష్ట్రం అబివృద్ధి ఉంటుందని మహనీయుల ఆశయాలను మనమందరం ముందుకు తీసుకపోవాలని, ముఖ్యంగా యూనిఫాం సర్వీస్ల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు ఎందుకంటే బాబు జగ్జీవన్ రామ్ ప్రత్యేకమైన గౌరవం ఇవ్వడం జరిగినది అందరిని యుద్ధంలో భారత రక్షణ కోసం భాగస్వాములను చేశారు. ముఖ్యంగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఎసిపి రాఘవేంద్ర రావు ,ఎ ఆర్ ఎసిపి ప్రతాప్ , ఇన్స్పెక్టర్ లు సతీష్ ,ప్రేం, శ్రీనివాస్ , ఆర్ఐ లు దామోదర్ , శ్రీనివాస్ , మల్లేశం ,ఆర్ ఎస్ ఐ విశ్వజా , సిసి హరీష్ , సిబ్బంది పాల్గొన్నారు

# అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా "ఆరేవోయిర్ 2025 సంబరాలు

### విద్యార్థిని విద్యార్థులు భ్రమలో బతికితే ఎలాంటి ప్రయోజనం ఉండదు

### అల్ఫోర్స్ కళాశాల కరెస్పాండెంట్ రవీందర్ రెడ్డి

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 05, (ప్రజాజ్యోతి)

అల్ఫోర్స్ మహిళా డిగ్రీ,పి.జి. కళాశాల ఫేర్వెల్ పార్టీ వేడుక సంబరాలు "ఆరేవోయిర్ 2025" కార్యక్రమన్నీ శనివారం స్థానిక రేకుర్తిలోని రాజశ్రీ గార్డెన్స్లో ఘనంగా నిర్వహించారు. కళాశాల కరెస్పాండెంట్ శ్రీ వి.రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం సత్తు మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగాలలో రాణించాలంటే విషయపరిజ్ఞానము ఒకటే సరిపోదని, నైపుణ్యాలని పెంపోందించుకోవాలని దానికి అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కాలేజిలో అవలంబిస్తున్నా ట్రైనింగ్లని ఉపయోగించుకోవాలని సూచించారు. తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడు తను ఎలా కష్టపడిన అనుభవాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఒక నిర్ధిష్టమైన లక్ష్యాన్ని ఎన్నుకొని, ప్రణాళిక బద్ధంగా కష్టపడి చదివితే ఎలాంటి విజయం అయిన సాధించావచ్చు అని తెలిపారు. తమకోసం సర్వస్వాన్ని వెచ్చిస్తున్న తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు.కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పుడు నాకు టైం బాగా లేదు, నాదైనా ఓరోజు వస్తుంది. అప్పుడు నా జీవితం మారిపోతుంది అని కలాలు కంటు భ్రమలో బతికితే ఎలాంటి ప్రయోజనం ఉండదు. మీరు ఎలాంటి జీవితం కోరుకుంటున్నారో దానికి అనుగుణంగా లక్ష్మాన్ని ఏర్పరుచుకొని, దానిని సహాకారం చేసుకోవాడినికి ప్రయాత్నలు మొదలు పెట్టిన క్షణం నుంచే మార్పు మొదలు అవుతుందని అన్నారు. అనుకూల సమయం కొసం వేచి చూస్తూ ఉండాకుండా, సమయాన్ని మీకు అనుకూలంగా మార్చుకోవాలని తెలిపారు. 1,3,5 సెమిస్టర్ పరీక్షాలలో ప్రతిభా కనబర్చిన విద్యార్థులకు ఇన్ఫోసిస్,టిసియస్,జెన్పాక్ట్ వంటి ఎన్నో బహుళాజాతి సంస్థలలో ప్రాంగణ నియామకాలను సాదించినా




విద్యార్థులను మెమోంటోతో సత్కరించి,అభినందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నా ముఖ్యఅతిథి గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశంను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్రెడ్డి సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్, ఎన్.యస్.యస్. ప్రోగ్రాం అధికారులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించరు. విద్యార్థినుల ఆట,పాటలతో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.



# మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు కు ఘన నివాళులు

మల్లపూర్ ఏప్రిల్ 05,ప్రజాజ్యోతి:

మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు రెండవ వర్ధంతి సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు జావిడి రాజారెడ్డి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ



సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయినీ హన్మాండ్లు మాట్లాడుతూ స్వర్గీయ కొమిరెడ్డి రాములు ఆశయాలను కొనసాగిద్దామని,బడుగు బలహీనుల కోసం ఎంతగానో కృషి చేశారని,నక్సల్ సిద్ధం నమ్మిన వ్యక్తి గా ఎన్నో పోరాటాలు చేశారని,బడుగు బలహీనులకు భూపంపిణీ చేసిన దమ్మున్న లీడర్ గా,వారి అనుచరులు ఎక్కడ ఉన్న గుండె ధైర్యంతో బతుకుతారని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కటకం గంగారెడ్డి, మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు భైరవేణి శశి గౌడ్, కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు పుప్పాల వినోద్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మారుతి, నర్సయ్య,సాయిలు,సురేష్, శ్రీనివాస్, రణధీర్, నరేష్,సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## ఆర్మీ నేవీ ఉద్యోగాలకు ఎంపికైన యువకులకు సన్మానం

కోనరావుపేట , ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి):





మండలం లోని కొండాపూర్ గ్రామానికి చెందిన పోశవేణి అభినయ్ ఇండియన్ ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యాడు..తల్లిదండ్రులు పొచవేని ఎల్లయ్య,జ్యోతి వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. హైదరాబాద్ లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతూ ఉద్యోగ ప్రయత్నం చేసి ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యాడు. మరియు అదే గ్రామానికి చెందిన గొల్లపెల్లి వివేక్ వర్ధన్ గౌడ్ భారత నౌకాదళం ఉద్యోగానికి ఎంపికయ్యాడు..తల్లిదండ్రులు గొల్లపెల్లి దేవరాజు,లత వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తు న్నారు..హైదరాబాద్ లో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతూ ఉద్యోగ ప్రయత్నం చేసి ఇండియన్ నేవి కి ఎంపికయ్యాడు. ఒకే గ్రామం నుండి ఇద్దరు కలిసి చదువుకునే మిత్రులు సెలెక్ట్ అవ్వడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను వేగవంతం చేయాలి

### సింగరేణి డైరెక్టర్ వెంకటేశ్వర్లు

గోదావరిఖని , ఏప్రిల్ 2 (ప్రజా జ్యోతి)

2025 26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను వేగవంతం చేయాలని సింగరేణి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ (పా) కె.వెంకటేశ్వర్లు ఆదేశించారు.శనివారం ఆయన ఆర్జీ1జిఎం కార్యాలయంలో ఉత్పత్తి,ఉత్పధకత,రవాణా,సంక్షేమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఆర్జీ1 జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ప్రాజెక్టు ఆఫీసర్లు,ప్రాజెక్టు మేనేజర్స్,ప్రాజెక్టు ఇంజనీర్స్,అన్ని విభాగాల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి



హాజరయ్యారు.మెదటిసారిగా జిఎం కార్యాలయానికి డైరెక్టర్(పా) కు జిఎం ఘన స్వాగతం పలికారు.పుష్పగుచ్చం అందజేశారు.శాలువాతో సత్కరించారు. అనంతరం డైరెక్టర్ మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశిత లక్ష్యాలు బొగ్గు ఉత్పత్తి,ఉత్పదకత ఓబీ రిమూవింగ్,బొగ్గు రవాణా తదితర విషయాల పై సమీక్షించారు.ఈ సంవత్సరం నిర్దేశించిన లక్ష్యాల సాధనకోసం త్వరితగతిన బొగ్గు రవాణా చేయాలని సూచించారు.బొగ్గు రవాణాలో ఆలస్యం జరగకుండా వెను వెంటనే రవాణా అయ్యేలా ఏర్పాట్లు చేసుకోవాలని వివిధ విభాగాల అధికారులకు దిశా నిర్దేశం చేశారు.బొగ్గు ఉత్పత్తి తో పాటు తప్పని సరైన రక్షణ చర్యలు పాటిస్తూ ఉత్పత్తి చేయాలని సూచించారు.గత సంవత్సరం అర్జీ1లో వంద శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం అభినందనీయమన్నారు.ఇదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కుడా నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో యస్ఓటు జిఎం గోపాల్ సింగ్,అధికారులు చంద్ర శేఖర్,వెంకటేశ్వర్ రావు,ఆంజనేయులు,శివ నారాయణ,ఏజెంట్లు చిలక శ్రీనివాస్,రమేష్,ఆంజనేయ ప్రసాద్,పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి,కర్ణ, కుమారస్వామి,వర వరప్రసాద్,రాజేష్,లక్ష్మి రాజం,వీరా రెడ్డి,బీమా,హనుమంత రావు ఉన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘన నివాళి అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను



గుర్తుచేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలోనూ... ఆధునిక భారత దేశ నిర్మాణంలోనూ స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు.సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, ఆర్ ఐ కామరాజు ,సెక్షన్ సూపరిండెట్ జానకి రామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ కు ఘన నివాళులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి లో దివంగత నేత భారత ఉప ప్రధాని గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు రాజకీయవేత్త సంఘసంస్కర్త అణగారిన వర్గాల ఆశా కిరణం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలో అణగారిన వర్గాలకు బడుగు బలహీన వర్గాలకు ఆశా కిరణం లాగా ఎన్నో గొప్ప సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప రాజకీయ వేత్త సంఘసంస్కర్త స్వతంత్ర



సమరయోధుడు 40 ఏళ్ల సుదీర్ఘ మంత్రి వర్గంలో పనిచేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా ఆర్టిఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ రషీద్,కార్పొరేటర్ మలీదు వేంకటేశ్వరరావు,మండడపు లక్ష్మీ మనోహర్,జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, నగర ఓబీసీ, ఐ ఎన్ టి యు సి , మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్, షేక్ అబ్బాస్ భేగ్, లింగాల రవి కుమార్, సంపటం నరసింహారావు, కాళంగి కనకరాజు, నూకారపు వేంకటేశ్వరరావు, పర్వత శ్రీనివాస్,బండి నాగేశ్వరరావు, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,తూములూరి లక్ష్మీ నరసింహారావు, షేక్ రజీ భాయ్, నాళం సతీష్,ప్రతిభారెడ్డి, చంద్రిక, భవాని, జ్యోతి, లక్ష్మీ, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్,జాని, గుడిపూడి వేంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఫోటోకి పూలమాలలు వేసి నివాళులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం ఖమ్మం విద్యుత్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వారి కార్యాలయం లో ఇనుగుర్తి.శ్రీనివాసా చారి, జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ



సందర్భంగా మాట్లాడుతూ దేశానికి అందించిన సేవలను, ఉప ప్రధానిగా ఎదిగిన స్థితిని వివరించారు. ఈ కార్యక్రమంలో డిఈటి బాబు రావు , డిపిఈ విజిలెన్స్ డిఇ.వెంకటేశ్వరరావు , ఎస్ ఏ ఓ శ్రీధర్, ఏవో మురళి, ఖాదర్ బాబా, ఏ డి ఈ , సాంస్కృతిక కార్యదర్శి ఎం ప్రసాద్,ఏఈ లు ,నరేష్, జే ఏ ఓ సత్యనారాయణ ,బీ జే ఏ ఓ రమేష్, హెచ్ సి పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

### విద్యుత్ శాఖ అధికారి ఇనుగుర్తి శ్రీనివాసా

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :

సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా లో ఓల్టేజ్ నివారణకోసం,అధిక లోడ్ ను తట్టుకునేందుకు మరియు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు 33/11%ఖ౦% గవర్నమెంట్ హాస్పిటల్ నందు 5 ఎం వి ఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్ఫార్మర్ స్థానంలో 8 ఎంవిఏ సామర్థ్యం కలిగిన పవర్ ట్రాన్స్ఫార్మర్ నుశనివారం అమర్చి వినియోగదారులకు అందుబాటులోనికి తేవడం జరిగినది.

ఈ కార్యక్రమం లో శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసా చారి, విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ వారు , బాబు రావు,డి ఈ %ఐవఎష్ట్రశ్రీ%బీ రామా రావు,డి ఈ భద్రు పవార్,డి ఈబీ యాదగిరి, ఏడిఇ బీ రమేష్, ఏడిఈబీ వెంకన్న,ఏ ఇబీ భోజ్యా ,ఏ ఇబీ మరియు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.



# మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలి

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### విద్యతో జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

### మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్ళాలి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మనం ఆశించే మార్పు మన ఇంటి నుంచే ప్రారంభించాలనే సూక్తిని బాబు జగ్జీవన్ రామ్ పాటించారని, తన కుమార్తెను ఉన్నత విద్య చదివించారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వ్యతిరేకంగా పోరాటం చేశారని, కుటుంబాల గురించి ఆలోచించకుండా దేశం బాగు కోసమే పని చేశారని అన్నారు. ఎటువంటి పరిస్థితులలో జన్మించినా విద్య ఉంటే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని మహనీయులు నిరూపించారని కలెక్టర్ తెలిపారు. పిల్లలకు త్రాగునీరు అందించడంలో వివక్షను గమనించి దానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని, అన్యాయాన్ని ఎదురించాలని ఆయన మనకు బోధించారని అన్నారు. విద్యతో మంచి ఉపాధిని సంపాదించి ఆర్థికంగా బలోపేతం అవుతూ సమాజంలో మరో నలుగురికి సహాయం చేస్తూ కూడా అన్యాయం ఎదిరించవచ్చని, శాంతి మార్గంలో కూడా వివక్షతను పారద్రోలవచ్చని మన దేశం నిరూపించిందని అన్నారు. మనం ఆశిస్తున్న మార్పు మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని కలెక్టర్ సూచించారు. బయట చెప్పే సూక్తులను ఇంట్లో పాటిస్తూ ఆనాటి రోజులలో కూతురిని చదివించిన మహనీయులు బాబు జగ్జీవన్ తోడ్పాటు అందించాలని, అప్పుడే జీవితానికి ఒక సార్ధకత ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ బాటలో పోరాడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్న గ్రామంలో జన్మించినా దేశంలో అనేక సంస్కరణలు తీసుకొని రావడంలో కృషి చేశారని అన్నారు. జవహర్ లాల్ నెహ్రూ క్యాబినెట్ లో అతి చిన్న వయస్సులో స్థానం సంపాదించుకున్నారని, 40 సంవత్సరాల పాటు అనేక మంత్రిత్వ శాఖలలో పని చేసి దేశ ఉప ప్రధాని స్థాయికి ఎదిగారని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రిగా పేదల ఆకలి తీర్చేందుకు హరిత విప్లవం తీసుకుని వచ్చారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ కుమార్తె లోకసభ స్పీకర్ గా ఉన్న సమయంలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం రావడం జరిగిందని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల చరిత్ర ప్రతి ప్రత్యేక కుండలు ఉండేవని, ఇటువంటి దుర్భర పరిస్థితుల నుంచి రాజ్యాంగం కల్పించిన హక్కులు, విద్య, సాంకేతికతల కారణంగా ప్రస్తుతం అందరం సమానంగా ఉన్నామని అన్నారు. దళితుల పట్ల జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా పోరాటం చేశారని అన్నారు. దళితులకు ఆలయాల్లో ప్రవేశాలు కల్పించాలని ఉద్యమాలు చేశారని, దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్మిక శాఖ మంత్రిగా పని చేసే సమయంలో కనీస వేతనం చట్టం తీసుకొని వచ్చారని, ఆహార సంక్షోభ సమయంలో వ్యవసాయ శాఖ మంత్రిగా బాధ్యత తీసుకొని హరిత విప్లవం తీసుకుని వచ్చారని, రైల్వే శాఖ మంత్రిగా అత్యధిక కిలో మీటర్లు రైల్వే లైన్ అభివృద్ధి చేశారని అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ కన్వీనర్ జమళ్ళముడి దాస్ మహారాజ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బెనారస్ విశ్వ విద్యాలయంలో చదువుకున్నారని





తెలిపారు. శనివారం స్థానిక భక్త రామదాసు కళాక్షేత్రంలో షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు లతో కలిసి పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మహనీయుల జీవితాల నుంచి మనం స్ఫూర్తి పొందేందుకు జయంతి వేడుకలను ప్రభుత్వం నిర్వహిస్తుందని అన్నారు.

ప్రస్తుతం మనకు విద్య, ఇతర రంగాలలో అవకాశాలు లభిస్తున్నాయంటే దానికి గతంలో మన పూర్వీకులు చేసిన శ్రమ ఎంతో ఉందని అన్నారు. 80 సంవత్సరాల క్రితం మనకు విద్య అవసరం లేదు, పరిపాలన చేత కాదు వంటి కారణాలు చెబుతూ అనేక రకాలుగా విభజించేందుకు ప్రయత్నం చేశారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి అనేక మంది మహనీయులు, పెద్దలు బ్రిటిష్ సామ్రాజ్యానికి రామ్ అని కలెక్టర్ తెలిపారు. ఆడపిల్లలకు చదువు ఎందుకు అనే రోజులలో తన కుమార్తెను సివిల్ సర్వీస్ వరకు చదివించారని అన్నారు. మహనీయులు సమాజంలో మార్పు కోసం పని చేశారని, వారిని ఒక వర్గానికి మాత్రమే పరిమితం చేయవద్దని అన్నారు. భారత దేశం ఎదుర్కొన్న ఆహార సంక్షోభ సమయాల్లో హరిత విప్లవం తీసుకుని రావడంలో జగ్జీవన్ రామ్ కృషి ఉందని అన్నారు.

నేడు పేదలకు ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తుందంటే గతంలో ఇటువంటి మహనీయులు చేసిన కృషి కారణమని కలెక్టర్ తెలిపారు. సమాజంలో వేల సంవత్సరాల నుంచి అణిచివేతకు గురై వెనుకబడిన వర్గాలకు దేశ సంపదలో మొదటి హక్కు కల్పించి, వారిని ఇతర వర్గాలతో సమానంగా అభివృద్ధి చేసేందుకు వివిధ శాఖలు పని చేస్తున్నాయని కలెక్టర్ తెలిపారు.

దేశంలో ప్రతి ఒక్కరికి అభివృద్ధి ఫలాలు సమానంగా అందినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు. మనం వ్యక్తిగతంగా ఎదగడం ముఖ్యం కాదని, మనం ఎదిగే సమయంలో మరో నలుగురికి ఒక్కరికి తెలియజేయాలని జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. భవిష్యత్తు తరాలకు మహనీయుల చరిత్ర, ఆశయాలు ఆలోచన విధానం తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా చేశారని, 29 సంవత్సరాల చిన్న వయస్సులోనే శాసన మండలికి ఎంపికయ్యారని, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు. 1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారని, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. సుదీర్ఘ కాలం పని చేసి పార్లమెంటరీ వ్యవస్థకు గౌరవం తీసుకువచ్చిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపారు. చిన్నతనం నుంచి అంటరాని తనం వంటి వివక్షత, అవమానాలను ఎదుర్కోంటూ రాజ్యాంగ సంస్థల్లో కీలక పదవులు చేపట్టి అత్యున్నత స్థాయికి ఎదిగారని తెలిపారు. అంటరానితనం గతంలో చాలా ఉండేదని, మంచి నీరు త్రాగేందుకు దళితులకు తెలిపారు. కార్మికులకు కార్మిక చట్టాలు రక్షణ కల్పిస్తున్నాయంటే దానికి కారణం బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. గ్రామీణ ప్రాంతాలలో మీ సేవా యూనిట్ల ఏర్పాటును వేగవంతంచేయాలని కోరారు. రాజీవ్ యువ వికాసం పథకం క్రింద వేలాది మంది నిరుద్యోగులకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అంతకుముందు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లోనీ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కళావతి బాయి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవ కమిటీ అధ్యక్షులు కొర్లపాటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ముడుసు జాకబ్ ప్రతాప్, ఇటికల లత, కో కన్వీనర్ లు, గౌరవ సలహాదారులు, కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వంతో ఉన్నా.. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తాం

ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి:

ప్రభుత్వంతో ఉన్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటం చేస్తామని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య స్పష్టం చేశారు. శనివారం ఇల్లందు పట్టణంలోని 11వ వార్డులో 10, 11 వార్డులకు సంబంధించిన మహాసభలను ఏర్పాటు చేశారు. ముందుగా సిపిఐ జెండాను కొంగర వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కె. సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీలైన 6 గ్యారంటీలను అమలు చేయాలని, అమలు చేసే వరకు సిపిఐ పార్టీ పరంగా పోరాటం చేస్తామన్నారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ బలాన్ని చూపించాలని పేర్కొన్నారు. ఇల్లందులో నూతన జెకె ఓసి విస్తరణ ద్వారా సింగరేణి కార్మికులను ఇతర ప్రాంతాలకు బదిలీ చేయకుండా, నిర్వాసిత ప్రాంతాలకు మెరుగైన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీని ప్రకటించి వెంటనే ఓసిని ప్రారంభించాలని కోరారు. సింగరేణి సంస్థలో రాజకీయ నాయకుల ప్రాభల్యం రానురాను పెరిగిపోతుందని, సింగరేణిలో కార్మిక సంఘాల ప్రాతినిధ్యం క్రమక్రమంగా తగ్గిపోతుందని తెలిపారు. ఇల్లందు, మణుగూరు, కొత్తగూడెం ఏరియాలను కలుపుకొని ఓ పవర్ ప్లాంట్ ను సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేయొచ్చన్నారు. సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన కొత్తగూడెం, ఇల్లందు సోలార్



ప్లాంటు ద్వారా కొన్ని రూ. కోట్ల నష్టం సింగరేణి సంస్థకు వచ్చిందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా నాయకుడు దేవరకొండ శంకర్, పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాస శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ కుమ్మరి రవీందర్, నాయకులు రాజారామ్, సుందర్, విజయ, షేక్ వలి తదితరులు పాల్గొన్నారు.

## సన్నబియ్యం పంపిణీలో కేంద్ర సహకారమే ఎక్కువ

### అత్త సొమ్ము అల్లుడు దానం అన్నట్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరు

### రేషన్ దుకాణాలలో నరేంద్ర మోడీ బొమ్మ పెట్టాల్సిందే

### బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 05, ప్రజాజ్యోతి :

తెలంగాణ రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ సందర్భంగా అందులో పాత్ర కేంద్రాని దే ఎక్కువగా ఉందని అందుకు ప్రధానమంత్రి మోడీ బొమ్మను ప్రజా పంపిణీ బ్యానర్లో పెట్టాలని బిజెపి మండల అధ్యక్షుడు



గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. నిధులు కేంద్రానివి అయితే సోకులు మాత్రం తెలంగాణ రాష్ట్రానివిగా అన్నట్లుగా కనిపిస్తుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ వాడవాడలా కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు జోరుగా ప్రచారం చేసుకుంటున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ లక్ష్మీదేవిపల్లి మండలం అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండించారు. శనివారం శ్రీనగర్ కాలనీలోని రేషన్ షాప్ ను సందర్శించి లబ్ధిదారులతో ఆయన మాట్లాడుతూ సొమ్మొకడిది సోకొకడిది అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుందని పేద ప్రజలకు ఇచ్చే ఆరు కిలోల బియ్యంలో ఐదు కిలోలు కేంద్ర ప్రభుత్వం ఇవ్వగా రాష్ట్ర ప్రభుత్వం కేవలం 1కిలో మాత్రమే ఇస్తుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఐదు కిలోల బియ్యాన్ని ఉచితంగా అందిస్తుంది కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ మాత్రం అందుకు భిన్నంగా తామే పూర్తిగా భరిస్తున్నట్టు మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నాయకులు జోరుగా ప్రచారం చేసుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం రేషన్ పథకం కోసం కేంద్ర 10 వేల కోట్లు ఖర్చు చేయడం అక్షర సత్యమని కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పే మాటలు చూస్తే పనులకు పొంతన లేకుండా రాష్ట్ర ప్రభుత్వమే 10 వేల కోట్లు భరిస్తుందని బహిరంగ సభలో చెప్పడం సిగ్గుచేటని మాలోత్ గాంధీ నాయక్ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం భద్రాచలం వస్తున్న సందర్భంగా లబ్ధిదారులతో భోజన కార్యక్రమం నిర్వహించడం అత్త సొమ్ము అల్లుడు దానం చేసిన చందంగా ఉందని ఆయన తెలిపారు. మహిళలకు ఇస్తానన్న 2500, వృద్ధులకు నాలుగు వేల రూపాయలు, రైతు బంధు రైతు రుణమాఫీ ఇప్పటికి ప్రజలకు చేరలేదని అన్నారు. శ్రీరాముడి కళ్యాణ పట్టాభిషేకానికి వస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి శ్రీరాముడు మంచి బుద్ధిని ప్రసాదించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా దీవించాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు. రావుల రాము కవిత రమాదేవి. కళ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

### ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ

కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 05, ప్రజాజ్యోతి :

భారతదేశ తొలి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెబుతూ అనగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్యా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన గొప్ప వ్యక్తి అని, కుల రహిత సమాజం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని ఆయన సేవలు మరువలేనివి అని కొనియాడారు. ఆయన ఆశయాలను స్మరించుకుంటూ సమానత్వం, సోదరభవం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలని డిఎస్పీ పేర్కొన్నారు.

## ఘనంగా టీఎన్జీవో ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి :

స్థానిక టీఎన్జీవో కార్యాలయం లో ప్రెసిడెంట్, సెక్రెటరీ డెక్క నరసింహారావు, గగ్గురి బాలకృష్ణ ఆధ్వర్యంలో శనివారం బాబు జగజీవన్




రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల ఫలితంగానే భారతదేశానికి స్వతంత్రం సిద్ధించిందని అట్టివారినీ సందర్భోచితంగా మననం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయ పౌరుడి పై ఉన్నదని, బాబు జగ్జీవన్ రామ్ భారతదేశానికి ఉప ప్రధాని గానే కాక అనేక పదవులను అలంకరించి భారతదేశ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారనీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వెల్ఫేర్ డిపార్ట్మెంట్ కార్యదర్శి పసుమర్తి అపర్ణ, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ భాషా, ట్రెజరర్ పడిగ నరసింహారావు, గాంధీ, అంజిబాబు, హరి ప్రమోద్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితర ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ సేవలు మరువరానివి

ఇల్లందు, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి : భారతీయ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువరానివని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం ఇల్లందు కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రాయ్ 118వ జయంతి వేడుకలను



నిర్వహించారు. బాబు జగ్జీవన్ రాయ్ చిత్రపటానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. ఉమామహేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, దళిత బాంధవుడు, సమతవాది, సంఘసంస్కర్త, కులహిత సమాజం కోసం పాటుపడిన ఆదర్శ నేత జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు దంతాల ఆనంద్, పెద్దూరి నర్సయ్య, రవి నాయక్, మామిడి జయప్రకాష్, కలవల సుధాకర్, మారి మురళి తదితరులు పాల్గొన్నారు.

## మేయిన్ హాస్పిటల్ లో సీఎంఓగా పదవీబాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్

### కిరణ్ రాజ్ కుమార్ ను అభినందించిన ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం, ఏప్రిల్ 5, ప్రజాజ్యోతి : కొత్తగూడెం ప్రధాన ఆసుపత్రిలో సి.ఏం.ఓ గా పదవీ బాధ్యతలు చేపట్టిన డా. కిరణ్ రాజ్ కుమార్ కి అభినందనలు తెలిపి ప్రధాన ఆసుపత్రి అభివృద్ధికి కృషిచేయాలని, కార్మికులకు , రోగులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని కోరడం జరిగింది. అందుకు యూనియన్ పరంగా కావాల్సిన సహాయ సహకారాలు అందించడానికి ఏఐటీయూసీ ఎల్లవేళలా సిద్ధం అని నాయకులు తెలపడం జరిగింది.



అందుకు తనవంతుగా కృషి చేస్తానని సి.ఏం.ఓ యూనియన్ నాయకులకు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి. రమణమూర్తి, రామ్మోహన్, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

సుల్తానాబాద్ ఏప్రిల్ 5 (ప్రజా జ్యోతి) బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి వేడుకలను పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు జగజీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి



ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల కోసం కృషి చేశారని కొనియాడారు. బాబు జగజీవన్ రామ్ ఉప ప్రధానిగా తాను అట్టడుగు వర్గాల కోసం రాజకీయంగా ఎదుగుదల కోసం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అమలు చేయడం కోసం ఎంతో కృషి చేశారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ కల్వల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు చిలక రాజేశం ముఖ్య సలహాదారులు న్యాతరి ప్రభాకర్ సంకన పల్లి లక్ష్మణ్ తిప్పారపు దయాకర్ ఆరేపల్లి ఇల్లారావు ఆరేపల్లి రాహుల్ ఎద్దుల శంకర్ ఆశాడపు ముఖేష్ కనకం శంకర్ ఎనగందుల నాంపల్లి మంథని రమేష్ ప్రభాకర్ కల్వల సంజీవ్ ఆరెపల్లి హనుమంతు మహంకాళి శంకర్ కలేగు ర విజయ్ కుమార్ విజయ్ కుమార్ కనకం శంకర్ న్యాతరి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీరామనవమి వేడుకలకు అయోధ్య ముస్తాబు

మొదటిపేజీ తరువాయి..

బాలరామయ్యకు తిలకం దిద్దనున్నాడు. ఈ వేడుకను తిలకించేందుకు ట్రస్ట్ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఇక నవమి రోజు ఉదయం 9.30 గంటల నుంచి 10.30 గంటల వరకు అభిషేకం, ఉదయం 10.40 గంటల నుంచి 11.45గంటల మధ్య ఆరాధన కార్యక్రమాలు జరగనున్నట్లు ఆలయ ట్రస్ట్ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. కాగా, ఏటా శ్రీరామనవమి రోజున రాముడి విగ్రహం నుదుటన సూర్య కిరణాలు ప్రసరించేలా అధికారులు ఆలయ నిర్మాణంలో ప్రత్యేక వ్యవస్థను రూపొందించారు. ఆలయం మూడో అంస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్య కిరణాలు పడేలా ఏర్పాట్లు చేశారు. ఇందు కోసం పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఓ పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కనిపిస్తుంది. మూడున్నర నిమిషాల పాటు కనిపించే ఈ సూర్యకిరణాల తిలకం 58 మిల్లీ మీటర్ల పరిమాణంతో ఉంటుంది. ఇందులో రెండు నిమిషాలు పూర్తి స్థాయిలో తిలకంగా కనిపిస్తుంది.

## హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ల ఎంపిక

మొదటిపేజీ తరువాయి..

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి దుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్లు అత్యంత కీలకమైన కమిషన్లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు

### యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలి
### అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి
### వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారు
### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్గొండ ఏప్రిల్ 05(ప్రజాజ్యోతి ప్రతినిధి): యువత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ను ఆదర్శంగా,



స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా నల్గొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటరాని వారికి తన జీవితాన్ని అంకితం చేశారని, అందరూ సమానంగా ఉండాలని, అంటరానితనమన్నదే ఉండకూడదని, అంటరానితనం నిర్మూలనకు కృషి చేశారన్నారు. వ్యవసాయ, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా ఎన్నో మార్పులను తీసుకొచ్చారని, ప్రత్యేకించి వ్యవసాయంలో హరిత విప్లవానికి కృషి చేశారన్నారు. ఈరోజు దేశంలో ఎగుమతులు మంచి, స్థాయిలో ఉన్నాయంటే దానికి కారణం జగ్జీవన్ రామ్ అని అన్నారు. జగ్జీవన్ రామ్ కూతురు మీరా కుమార్ లోక సభ స్పీకర్ గా తెలంగాణ బిల్లును పాస్ చేయడంలో ప్రముఖ పాత్ర పోషించారని అన్నారు. నల్గొండ జిల్లాలో అభివృద్ధిలో భాగంగా ఈనెల 7న అడ్వాన్సుడ్ టెక్నాలజీ కేంద్రాన్ని ప్రారంభించనున్నామని ,దీని ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని చెప్పారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం ప్రత్యంకించి దళితులకు ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేయడం అభినందనీయమని పోలీస్ శాఖను అభినందించారు. ప్రతి ఒక్కరూ క్రమ పద్ధతిలో జీవన విధానం మలచుకొని ముందుకు వెళ్లి జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే ఆయనకు నిజమైన నివాళులర్పించిన వారమవుతామని అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ భవన్ ను బాగు చేయించేందుకు 25 లక్షల రూపాయలను జిల్లా మినరల్ ఫండ్ నుండి ఇవ్వాలని




ఆయన జిల్లా కలెక్టర్ తో కోరారు. అంతేకాక తన ఎమ్మెల్యే నిధుల నుండి మరికొంత మొత్తాన్ని ఇస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం కింద దళితులకు స్వయం ఉపాధి అవకాశాలు ఎన్నో ఉన్నాయని ,వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా దళిత యువతకు అయిన విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలో ఎస్సి స్టడీ సెంటర్ ను ఏర్పాటు చేస్తామని, అంతేగాక వన్ టౌన్ లో ఉన్న లైబ్రరీ పూర్తిగా శిథిలావస్థలో ఉన్నందున దాని స్థానంలో మోడల్ లైబ్రరీని కడతామని, ఎస్ ఎల్ బి సి వద్ద 25 ఎకరాలలో అన్ని వర్గాల వారికి 6 నుండి 12వ తరగతి వరకు చదివేందుకు యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ను ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం 30 కోట్ల రూపాయలు ఇదివరకే మంజూరు చేసిందని వచ్చే నెలలో టెండర్లు పిలవనున్నామనిమంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ఎలాంటి వనరులు లేని బీహార్ లాంటి అత్యంత వెనుకబడిన "ఆరా" ప్రాంతం నుండి వచ్చిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంచలంచలుగా ఎదుగుతూ భారత ఉప ప్రధానిగా అయ్యారని, వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని, ప్రతి ఒక్కరూ వారి వ్యూహాన్ని నేర్చుకోవాలన్నారు. గంగ పరివాహక ప్రాంతంలో గ్రీన్ రెవల్యూషన్ తీసుకురావడంలో, ఆ ప్రాంతాన్ని వీట్ బౌల్ గా ఎలా చేయాలో అన్న విషయమై ఆయన చేసిన అధ్యయనం గొప్పదన్నారు. ఆయన సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రక్షణ శాఖ మంత్రిగా, ఉప ప్రధానిగా తన స్పష్టమైన మార్పు చూయించారన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గొప్ప సంఘసంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడని, ప్రతి ఫోర్టు పోలియోలో తనదైన ముద్రను వేశారన్నారు. దళిత వర్గాల్లో ఆయన చేసిన కృషి మరువలేనిదని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా వారు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంతకుముందు మర్రి గూడా చౌరస్తాలో ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, చక్రాల రామరాజు, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, దున్న యాదగిరి,బుర్ర సుధాకర్ తదితర దళిత నాయకులు మాట్లాడారు. అంతకుముందు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కళా ప్రదర్శన ఇచ్చారు.

# భద్రాద్రిలో.. 'బొబ్బల నరసింహుడు'

- రామయ్య కంటే ముందే దర్శనం
- పాపికొండల్లో ఉద్భవించిన స్వామివారు
- వైశాఖ పూర్ణిమనాడు తిరుకల్యాణోత్సవం

**తిరుమల వెళ్లే భక్తులు శ్రీవారి దర్శనానికి ముందు వరహాస్వామిని దర్శించుకునే ఆన వాయితీ పాటిస్తారు. ఇదే తరహా సంప్రదాయం భద్రాచలంలోనూ ఉంది. ఇక్కడ బొబ్బల లక్ష్మీనర్సింహస్వామిని ముందుగా దర్శించుకునే సంప్రదాయం చాన్నాళ్లు కొనసాగింది. కాలక్రమేణా ఆ ప్రాచుర్యం, ప్రాధాన్యత కోల్పోయింది.**



**భద్రాచలం కల్చరల్ ,ఏప్రిల్ 5(ప్రజాజ్యోతి ):**

### పాపికొండల గుండా..

స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ నైజాం జమానాలో భద్రాచలానికి రవాణా మార్గాలు అంతగా ఉండేవికావు. ఆ రోజుల్లో హస్నాబాద్ (పాల్వంచ) తాలూకా మీదుగా వచ్చే వారు బూర్గంపాడు మండలం గొమ్మూరు దగ్గర గోదావరి దాటి భద్రాచలం చేరుకునేవారు. రాజమండ్రి వైపు నుంచి వచ్చే భక్తు లు కాకులు దూరని కారడవిలో భయంభయంగా ప్రయాణించేవారు. దీంతో గోదావరిలో లాంచీల్లో ప్రయాణిస్తూ పాపికొండల మీదుగా భద్రాచలం చేరుకునేవారు. పాపికొండల దగ్గర గోదావరిలో సుడిగుండాలు సర్వసాధారణం. ఈ సుడిగుండాల పక్కన నుంచి ప్రయాణం చేసే సమయంలో నదీ వంపులో నీటి బుడగల తరహాలో పెడ బొబ్బల శబ్దాలు నదీ గర్భం నుంచి భయంకరంగా వినిపించేవి. కళ్లెదురుగా సుడిగుండాలు, హోరెత్తే పెడబొబ్బలాంటి శబ్దాల తీవ్రతకు భక్తులు ప్రాణాలు అరచే తిలో పెట్టుకుని ముందుకు సాగేవారు.

### ఉగ్ర గోదావరి..

భద్రాచలం పడవ ప్రయాణ మార్గంలో పాపికొండల దగ్గర బొబ్బల శబ్దం వినిపించే స్థలం దగ్గరికి రాగానే శాంతించాలని కోరుతూ భక్తులు పసుపు, కుంకుమలను గోదావరిలో చల్లేవారు. క్షేమంగా తమను భద్రాచలం చేర్చమని మొక్కుతూ కొబ్బరి కాయలను కొట్టి ప్రార్థనలు చేసేవారు. దశాబ్దాలపాటు ఈ ఆనవాయితీ కొనసాగింది. ఇదే సమయంలో పాపికొండల మార్గంలో బొబ్బల శబ్దం ఎందుకు వస్తుందనేది, ఎవరికీ అంతుచిక్కని ప్రశ్న గానే మిగిలింది. ఒకానొక సమయంలో కరువు వచ్చి గోదావరిలో నీటి మట్టం బాగా తగ్గిపోయింది. ఆ సందర్భంలో బొబ్బలు వచ్చే ప్రదేశంలో గజ ఈతగాళ్లతో వెతికించగా, నదీ గర్భంలో ఓ విగ్రహం కనిపించింది.



### నరసింహావతారం..

గోదావరి నదీ గర్భంలో దొరికిన ఆ విగ్రహాన్ని నిశితంగా పరిశీలించి నరసింహుడి విగ్రహంగా పండితులు గుర్తించారు. ఆ స్వామి వారిని భద్రాచలానికి తీసుకొచ్చి రామాలయానికి పడమర దిక్కున ఉన్న గుట్టపై కొలువుదీర్చారు. అప్పటి నుంచి బొబ్బల నరసింహుడిగా పూజించడం ప్రారంభించారు. ఆ తర్వాత కాలంలో పాపికొండల దగ్గర బొబ్బల శబ్దం రావడం తగ్గిపోయింది. దీంతో గోదావరిలో ప్రయాణించిన భక్తులు భద్రాచలం చేరుకుని ముందగా నదీ స్నానం చేసి ఆ తర్వాత తమను క్షేమంగా భద్రాచలం చేర్చిన నరసింహుడిని దర్శించుకునేవారు. ఆ తర్వాత సీతారాముల దర్శనానికి వెళ్లేవారని స్థల పురాణం చెబుతోంది.

### కంఠాహారంలో లక్ష్మీదేవి..

రాత్రి వేళలో ఆలయం నుంచి పెద్ద ఎత్తున బొబ్బల శబ్దాలు వస్తుండటంతో నరసింహుడిని శాంతింపచేయాలని పండితులు నిర్ణయించారు. దీంతో లక్ష్మీ అమ్మవారికి ఆలయంలో స్థానం కల్పించారు. కంఠాహారంలోకి లక్ష్మీ అమ్మవారిని ఆవాహనం చేసి, ఆ లక్ష్మీహారాన్ని బొబ్బల నరసింహుడికి అలంకరించారు. అప్పటి నుంచి రాత్రి వేళలో ఆలయం నుం చి బొబ్బల శబ్దాలు వినిపించడం తగ్గిపోయిందనేది పలువురు పేర్కొంటున్నారు. లక్ష్మీదేవి రాకతో బొబ్బల నరసింహుడే యోగానంద లక్ష్మీనరసింహు డిగా భక్తుల నుంచి పూజలు అందుకుంటున్నాడు.

### క్షేత్ర రక్షకుడు..

గోదావరిపై బ్రిడ్జి నిర్మించక పూర్వం భద్రాచలానికి ఇప్పటిలా భక్తులరాక లేదు. ఆ రోజుల్లో గోదావరిని దాటడం చాలా కష్టంగా ఉండేది. అలా భద్రాచలం చేరుకున్న భక్తులు తమను క్షేమంగా నదిని దాటించిన యోగా లక్ష్మీనరసింహుడిని దర్శించుకునే వారు. ఆ తర్వాతే రామయ్య దర్శనానికి వెళ్లేవారు. అయితే వంతెన నిర్మాణంతో రవాణా సౌక ర్యాలు మెరుగయ్యాక పడవ ప్రయాణాలు కనుమరుగయ్యాయి. బస్ స్టేషన్ వైపు నుంచి ఆలయానికి భక్తుల రాక పెరిగింది. దీంతో గోదావరి రామాలయం మధ్యన ఉన్న బొబ్బల నరసింహుడు (యోగానంద లక్ష్మీనర సింహుడు)ని దర్శించుకోవడం తగ్గిపోయింది. అయితే ఇప్పటికీ ప్రాచీన చరిత్ర తెలిసిన భక్తులు ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్నారు.

### రామయ్య తరఫున పట్టు వస్త్రాలు..

ప్రతీ శనివారం, ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజున ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు జరుపుతారు. వైశాఖ శుద్ధ త్రయోదశి నుంచి బహుళ తదియ వరకు లక్ష్మీనరసింహ స్వామికి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు. శుద్ధ చతుర్దశి రోజున నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ నాడు తిరుకల్యాణ మహోత్సవాలను జరుపుతారు. ఈ వేడుకలకు రామయ్య తరుపున పట్టువస్త్రాలను, తలంబ్రా లను దేవస్థానం అధికారులు అందిస్తారు. బొబ్బల నరసింహుడిని దర్శించుకుంటే భూతప్రేత బాధ లు, దుష్టగ్రహ పీడలు తొలగిపోతాయని భక్తులు విశ్వసిస్తారు

## చేతగాని పాలనతో తెలంగాణ అగాధం

మొదటిపేజీ తరువాయి..

కేటీఆర్తో పాటు ఉమ్మడి మహబూబ్నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు- సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు- గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు- తక్కువైతే ఇతర రాష్ట్రాల గిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు-దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు- కష్టాల నుంచి గ-÷-టటె-క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు-లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు-లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు- సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి-÷-టటె-ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు- యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967